Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఈనాడు
చిత్తూరు
గురువారం 17 ఆగస్టు 2017 16 పేజీలు

తెప్పలపై తేజస్సు - స్కందుని ఉషస్సు




శ్రీకాళహస్తిలో ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా తెప్పపై ఊరేగుతున్న సుబ్రహ్మణ్య స్వామి

6లో

సైన్స్ మ్యూజియంకు 70.11 ఎకరాలు

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం సహకారంతో తిరుపతిలో ఏర్పాటు చేయనున్న సైన్స్ మ్యూజియం కోసం తితిదేకు చెందిన 70.11 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతిని ప్రముఖ విద్య, వైజ్ఞానిక కేంద్రంగా అభివృద్ధి చేసే పనిలో భాగంగా సైన్స్ మ్యుజియం ఏర్పాటు చేస్తున్నారు. ఈ మ్యూజియం ఏర్పాటుకు తితిదేకు చెందిన భూమిని

... మిగతా 7లో



- సవరణల ముసుగులో అక్రమం
- మీసేవ కేంద్రాలే వేదిక
- కార్డుదారులకు తెలియకుండానే దరఖాస్తులు
- ఒకే నంబర్లతో మరొకరికి రేషన్‌కార్డులు

అక్రమాల కూర్పు!

న్యూస్‌టుడే, జిల్లా సచివాలయం(చిత్తూరు)

చిత్తూరుకు చెందిన సతీష్ భార్య ఉషా పేరుతో జన్మభూమిలో రేషన్ కార్డు జెఏపీ1085021000 50 మంజూరైంది. చౌకదుకాణం నుంచి నిత్యావసరాలు తీసుకున్నారు. గతనెలలో బియ్యం రాలేదు. తహసీల్దారు కార్యాలయంలో ఆరా తీస్తే.. రేషన్‌కార్డులో వివరాలు మారిపోయి ఉన్నాయి.
కార్డు నంబరు, అదే పేరుతో(ఉషా) మరో రేషన్‌కార్డు ఉన్నట్లు గుర్తించారు. కార్డులో భర్త పేరు, ఆధార్ నంబర్లు మారిపోయాయి. తన ప్రమేయం లేకుండానే కార్డులో వివరాలు మారిపోవడంతో విస్తుపోయిన ఆమె అధికారులకు ఫిర్యాదు చేశారు. మార్పు ఎలా జరిగిందని అధికారులు పరిశీలించగా.. సవరణ కోసం ఉషా మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోగా.. అక్కడ మార్పులు చేసినట్లు గుర్తించారు. వాస్తవానికి కార్డుదారుల పేరుపైనే ఉన్న మరొక మహిళ పేరుతో కొందరు ఈ పని పూర్తి చేశారు. ఇందుకు చిత్తూరులోని ఓ మీసేవ కేంద్రం వేదికైంది. ఘటనతో అప్రమత్తమైన అధికారులు సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించగా.. మరికొన్ని విస్తుగొలిపే అక్రమాలు వెలుగు చూశాయి.

రేషన్‌కార్డుల్లో సవరణల పేరుతో చోటుచేసుకున్న అక్రమాలన్నీ సాక్ష్యాత్తు జిల్లా కేంద్రంలో జరిగినవే. గత ఏడాది జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం జిల్లాలో 72 వేల నూతన రేషన్‌కార్డులను మంజూరు చేసింది. అధికారుల హడావుడి కారణంగా కార్డుల్లో భారీగా తప్పులు దొర్లాయి. కుటుంబ సభ్యుల పేర్లు, చిరునామా వంటి వివరాల్లో తప్పులు రావడంతో రెండు నెలల కిందట ప్రభుత్వం కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం, ఉన్న పేర్లలో తప్పులను సవరించడానికి అవకాశం కల్పించింది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని అక్రమార్కులు కొందరు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. సవరణల పేరుతో ఏకంగా కార్డులనే మార్చేయడం చేశారు. చిత్తూరులోని కొన్ని మీసేవ కేంద్రాల వేదికగా అక్రమార్కులు అక్రమాలకి తెర లేపారు. ఇందులో కొందరు దళారులు ప్రవేశించి కార్డులదారుల వివరాలను సమూలంగా మార్చేసి అదే కార్డు నంబరుతో తమకు కావాల్సిన వారి పేర్లను నమోదు చేశారు. వాస్తవానికి రేషన్‌కార్డుల్లో చిన్నపిల్లలు, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాకుంటే ప్రస్తుతం వారి ఆధార్ నంబర్ల ఆధారంగా పేర్లను చేర్చడం.. అందులో అక్షరదోషాలు ఉంటే సవరణ చేయడం వంటివి చేయడానికి మీసేవ కేంద్రాల్లో వీలుంది.

ఆన్‌లైన్ సవరణల పేరుతో..

కార్డుదారులు ఇచ్చే వినతిపత్రం ఆధారంగా కార్డులో సవరణకు చేయడానికి తహసీల్దారు కార్యాలయానికి పంపాల్సి ఉంది. ఇక్కడ అధికారులు వీటిని పరిశీలించి సవరణలను ఆమోదించాలి. కానీ ఈ తంతు లేకుండానే ఆన్‌లైన్‌లో సవరణల పేరుతో వివరాలను మార్చేస్తున్నారు. తమ ప్రమేయం లేకుండానే కార్డు ఇతరుల పేరుపైకి మారిపోవడం గుర్తించిన ఓ కార్డుదారులు అధికారులకు ఫిర్యాదు చేయడం.. వారు విచారణ

... మిగతా 7లో



పైన వృత్తంలో ధనలక్ష్మీ పేరుతో రేషన్‌కార్డు. కింద అదే నంబరులో పీఎస్ హేమలత పేరుతో మారిన రేషన్‌కార్డు

ఈనాడు

'ఈనాడు', 'ప్రియ' సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

ఘుమఘుమలాడే కమ్మని వంటకాల తయారీ..!

... 6 లో

నిల్వ కేంద్రాల్లో అవినీతికి చెక్..

❖ 'ఈ-పోస్' ద్వారా దుకాణాలకు బియ్యం ❖ చిత్తూరు, కుప్పంలో ప్రయోగాత్మకంగా అమలు



పౌరసరఫరాల సంస్థ మండల నిల్వ కేంద్రాల(గోదాములు)లో జరిగే అక్రమాలకు ఇక అడ్డుకట్ట పడనుంది. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇప్పటికే పలు సమూలమైన సాంకేతిక మార్పులు జరిగాయి. ఇందులో భాగంగానే ఈ-పోస్(వేలిముద్ర ఆధారిత) విధానంలో రేషన్ కార్డుదారులకు సరకుల పంపిణీ జరుగుతోంది. ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసింది. మండల నిల్వ కేంద్రాలలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పౌరసరఫరాల సంస్థ చర్యలు చేపట్టింది. నిల్వ కేంద్రాల నుంచి చౌక ధరల దుకాణాలకు బియ్యంను ఈ-పోస్ పద్ధతిలో సరఫరాకు శ్రీకారం చుట్టారు. తొలివిడతగా చిత్తూరు, కుప్పం నిల్వ కేంద్రాలలో ఈ నెల నుంచే నూతన విధానాన్ని ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇక్కడ విజయవంతమైతే జిల్లాలోని 28 కేంద్రాల్లో అమలు చేయనున్నారు.

– న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

... వివరాలు 7లో

నృత్య నీరాజనం



ఇస్కాన్‌లో కళాకారిణి నృత్య ప్రదర్శన

... వివరాలు 16లో

నిలువు దోపిడీ.. నిఘాతో కట్టడి

❖ అధిక ఫిర్యాదులు కల్యాణకట్టపైనే
❖ నిఘా ఏర్పాటు చేసిన విజిలెన్స్
❖ విచారణాధికారిని నియమించిన తితిదే ఈవో



తల వెంట్రుకల మొక్కు తీర్చుకునేందుకు తిరుమలకు వచ్చే భక్తులను కల్యాణకట్టలోని కొందరు క్షురకులు నిలువు దోపిడీ చేస్తున్నారు. చేతిలో పైకం పడితేనే తలపై కత్తిపెట్టని పరిస్థితి నెలకొంది. అలా ఇవ్వకుంటే తలపై గాట్లు తప్పవు. చేసేది లేక ఎంతోకొంత ముట్టజెప్పాల్సిన పరిస్థితి. సమస్యపై ఉన్నతాధికారులకు అధిక సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో ప్రత్యేక దృష్టిసారించారు. విజిలెన్స్ అధికారులు సైతం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇప్పటికే తితిదే ఈవోకి నివేదిక అందజేశారు. దీని ఆధారంగా డిప్యూటీ ఈవో స్థాయి అధికారిని నియమించి కూపీ లాగుతున్నారు. విచారణ అనంతరం తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

... వివరాలు 7లో

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడానికి యత్నించిన యువకుడు

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: దళితులను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలో చేపట్టిన నిరసన చివరకు ఆందోళనకు దారితీసింది. మంత్రిని వెంటనే తొలగించాలని అంబేడ్కర్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సి.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ.. జీవకోనలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా దళితులు అగ్రవర్ణాల చేతిలో వివక్షకు గురవుతూనే ఉన్నారన్నారు. దళితుల విద్య, శుభ్రతపై మంత్రి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయన్నారు. తక్షణమే గవర్నర్ స్పందించి, మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రి దిష్టిబొమ్మను దహనం చేసే సమయంలో వివాదం చోటుచేసుకుంది. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి ముందువైపు ప్లకార్డులు చేబూని రోడ్డుకు అడ్డుగా నిలబడ్డారు. ఇదేసమయంలో అలిపిరి ఎస్సై శ్రీనివాసులు సిబ్బందితో కలసి అక్కడకు వచ్చారు. మంత్రి దిష్టిబొమ్మను దహనం చేయవద్దని శాంతియుతంగా నిరసన తెలియజేయాలని సూచించారు. ఇందుకు అభ్యంతరం తెలిపిన సంఘ ప్రతినిధులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు సైతం తమ పట్ల వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపున.. పలువురు మంత్రి దిష్టిబొమ్మను దహనం చేసే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడం. . ఇంతలో శివకుమార్ అనే వ్యక్తి తనవెంట తెచ్చిన బాటిల్లోని పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకోవడానికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆందోళనకారుడి నుంచి పెట్రోల్ బాటిల్‌ను లాగేసుకుని అదుపులోకి తీసుకున్నారు. ఆందోళన చేస్తున్నవారిని అలిపిరి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆందోళన కార్యక్రమంలో వైకాపా ఎస్సీసెల్ విభాగం ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, దళిత సంక్షేమ సంఘం నాయకులు గుణశేఖర్, హరి, క్రాంతికుమార్, చంద్రయ్య, రామచంద్ర, రామ్మూర్తి, చిన్నబ్బ, దొరస్వామి, వాసు తదితరులు పాల్గొన్నారు.


పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడానికి ప్రయత్నించిన ఆందోళనకారుడిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ఘర్షణలో వ్యక్తి మృతి

ఇద్దరికి తీవ్రగాయాలు

టేకుమంద (బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: భూతగాదాల ఘర్షణలో వ్యక్తి మృతి చెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని టేకుమందలో బుధవారం జరిగింది. ఈ ఘటన బంగారుపాళ్యంలో కలకలం రేపింది. ఘర్షణలో గాయపడిన వ్యక్తి బుధవారం రాత్రి మృతిచెందాడన్న సమాచారంతో టేకుమందలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నెల 14వ తేదీన కేజీసత్రంలో జరిగిన ఘర్షణలో యువకుడు మృతి చెందిన సంఘటన మరవకనే మరో ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. బంగారుపాళ్యంలో ఇది కలకలం రేపుతోంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని టేకుమంద గ్రామానికి చెందిన శ్రీరాములుకు బలిజపల్లెకు గ్రామానికి చెందిన చకోధరయ్యకు భూతగాదాలు ఉన్నాయి. ఈక్రమంలో బుధవారం టేకుమంద సమీపంలోని కొండల కుంట ప్రాంతంలో భూమి విషయమై శ్రీరాములు, అతని మామ మునిరెడ్డి, శ్రీరాములు కుమార్తె ఝాన్సీలక్ష్మీలపై చకోధరయ్య అతని వర్గీయులు తులసీరామ్, కోదండయ్య, బాబు, వాసు, సురేష్, అంజి, శంకరయ్య కర్రలు, రాడ్లతో దాడి చేశారు. ఈ ఘర్షణలో శ్రీరాములు(73), మునిరెడ్డి(67), ఝాన్సీలక్ష్మీ తీవ్రగాయాలకు గురయ్యారు. కాళ్లు చేతులు విరిగిపోయాయి. వీరిని చికిత్స నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వం వైద్యవిధానపరిషత్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శ్రీరాములు(73) మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మునిరెడ్డి(67), ఝాన్సీలక్ష్మీ(25)ని 108 వాహనంలో చిత్తూరు వైద్యశాలకు తరలించారు. బాధితురాలు ఝాన్సీలక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏఎస్ఐ మనోహర్ తెలిపారు. బంగారుపాళ్యం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఎస్ఎన్ఏ బేనియల్ రాష్ట్ర సదస్సు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రభుత్వ రుయా ఆసుపత్రిలోని శ్రీ పద్మావతి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, శిక్షణ పూర్తయిన భారత నర్సుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎస్ఎన్ఏ బేనియల్ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవైవరలక్ష్మి బుధవారం తెలిపారు. గురువారం నుంచి రెండురోజుల పాటు ఎస్వీ వైద్యకళాశాలలోని డాక్టర్ కృష్ణమూర్తి కళాక్షేత్రంలో ఈ సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి కామినేని శ్రీనివాస్, తిరుపతి ఎంపీ వరప్రసాద్, చిత్తూరు ఎంపీ డాక్టర్ ఎన్.శివప్రసాద్, తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ, చిత్తూరు ఎమ్మెల్యే డి.కె.సత్యప్రభ, మాజీ ఎంపీ చింతామోహన్, ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ప్రధానంగా వైద్యరంగంలో నర్సులు ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలనే అంశంపై చర్చిస్తామని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కృష్ణాష్టమి వేడుకల్లో విషాదం


మృతుడు రెడ్డెప్ప

ఎ.కొత్తకోట(చౌడేపల్లె), న్యూస్‌టుడే: కృష్ణాష్టమి వేడుకల్లో విషాద ఘటన మండలంలోని ఎ.కొత్తకోట పంచాయతీ ఎస్.రాయవరంలో మంగళవారం జరిగింది. గ్రామస్థుల కథనం మేరకు.. కృష్ణుని విగ్రహాన్ని రథంపై ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలంకరణ చేసి గ్రామ వీధుల్లో ఊరేగించారు. దీనిలో చురుకుగా పాల్గొన్న అదే గ్రామానికి చెందిన రెడ్డెప్ప(38)కు విద్యుత్ తీగ తగిలి విద్యుదాఘాతంతో అక్కడున్న రాతిబండపై పడ్డాడు. దీంతో అతని తలకు తీవ్రగాయమైంది. రక్తపు మడుగులో ఉన్న అతణ్ని గ్రామస్థులు హుటాహుటిన పుంగనూరు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుని తండ్రి వెంకటస్వామి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపంచనామా చేసినట్లు పోలీసులు తెలిపారు.


చిత్తూరు ప్రధాన తపాలా కార్యాలయం వద్ద సమ్మెలో పాల్గొన్న గ్రామీణ డాక్ సేవక్‌లు

గ్రామీణ డాక్‌సేవక్‌ల సమ్మె

స్తంభించిన తపాలా సేవలు

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే : గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్)ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా చిత్తూరు తపాలా డివిజన్ జీడీఎస్‌లు బుధవారం విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రం చిత్తూరులోని ప్రధాన తపాలా డివిజన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరంలో 300 మందికిపైగా జీడీఎస్‌లు పాల్గొని నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా చిత్తూరు డివిజన్ జీడీఎస్ సంఘం అధ్యక్షుడు నారాయణస్వామి మాట్లాడుతూ జీడీఎస్‌లకు 2016 నుంచి దక్కాల్సిన ఏడో వేతన సిఫార్సుల్ని అమలుచేయాలని, తమ డిమాండ్ నెరవేరేంతవరకు సమ్మెనుంచి వెనక్కి తగ్గేదిలేదని స్పష్టంచేశారు. జీడీఎస్‌లు రూ.6 నుంచి రూ.9 వేలలోపు వేతనాలతో, ఎటువంటి అలవెన్సులు లేకుండా, రోజుకు 9 గంటలకుపైగా పనిచేస్తున్నామని, తమకు ఎటువంటి సెలవులు, మెడికల్ సెలవుల్లేవని వాపోయారు. గ్రామీణ డాక్ సేవక్‌లకు జీతభత్యాల పెంపుపై విశ్రాంత తపాలా బోర్డు అధికారి కమలేష్ చంద్ర సానుకూలంగా రిపోర్టు ఇచ్చారని, అయితే ఈ సూచనలు ఇప్పటివరకు అమలుకాలేదని చెప్పారు. తమ డిమాండ్‌లు నెరవేర్చేవరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తేలేదని స్పష్టంచేశారు. జీడీఎస్‌లు సమ్మెకు దిగడంతో తపాలా సేవలు స్తంభించాయి. ఉపాధి హామీ చెల్లింపులు, పొదుపుతోపాటు ఇతర సేవలు నిలిచిపోయాయి. ఈ సమ్మెలో నాయకులు రామమూర్తి, షరీఫ్ అలీఖాన్, మురళి, గోపాలయ్యర్, మాధవి, సుబ్రహ్మణ్యం, జయకుమార్, గురుస్వామి, కృష్ణయాదవ్, దీప పరిసర మండలాలకు చెందిన తపాలా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆటో లైసెన్సుల మేళాకు విశేష స్పందన

తిరుపతిలో మొదటిరోజు 65మంది సద్వినియోగం


ఆటో లైసెన్సుల మేళా ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్టీవో వివేకానందరెడ్డి

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఆర్టీఏ కార్యాలయాల్లో ఆటో లైసెన్సుల మేళా బుధవారం ప్రారంభమైంది. తిరుపతిలో ఆర్టీవో వివేదకానందరెడ్డి ఈ మేళాను పర్యవేక్షించారు. తొలిరోజు తిరుపతిలో 65మంది ఆటోడ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ట్రాన్స్‌పోర్టు లైసెన్సు కోసం వచ్చే ఆటో డ్రైవర్లకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది దరఖాస్తును సిద్ధంచేసి అఫిడవిట్‌ను జత చేయిస్తున్నారు. ఆటోడ్రైవర్ల తాకిడితో తిరుపతి ఆర్టీఏ కార్యాలయం రద్దీగా మారింది. అక్కడి కౌంటర్ వద్ద ఆటో డ్రైవర్లు బారులు తీరారు.

ఆటోలో ప్రయాణం ప్రమాదం

జిల్లాలో 33,973 ఆటోలు ఉన్నట్లు ఆర్టీఏ అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అనధికారకంగా మరో 20వేల వరకు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయి. నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్సులు 4,955 ఉన్నాయి. ఈ లైసెన్సు ఉన్నవారు ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుని నడపడం నేరం. ట్రాన్స్‌పోర్టు లైసెన్సులు కలిగిన డ్రైవర్లు 4,203మంది ఉన్నారు. లైసెన్సు లేకుండా 29,770మంది డ్రైవర్లు ఆటోలను నడుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి ఆటోల్లో ప్రయాణిస్తే ప్రమాదం చోటుచేసుకున్నపుడు బీమా సదుపాయం వర్తించదని.. లైసెన్సు ఉన్న ఆటోల్లోనే ప్రయాణం చేయాలనే అంశాన్ని ప్రధానాంశం గా వివరిస్తూ ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రవాణాశాఖ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లైసెన్సులు పొందాలని సూచిస్తున్నారు.

ఎల్ఎల్ పరీక్షతో వెనకడుగు..

సాధారణంగా లైసెన్సు పొందేందుకు ఎలాంటి విద్యార్హత అవసరం లేదు. జనన ధ్రువీకరణ, చిరునామా ధ్రువపత్రం, ఆధార్‌తో సహా దరఖాస్తు చేసుకోవచ్చు. వాటిని సమర్పించిన అనంతరం ఆర్టీఏ కార్యాలయాల్లో నిర్వహించే లెర్నింగ్ లైసెన్సు పరీక్షలో ఉత్తీర్ణ సాధించాలి. ఈ క్రమంలో చాలామంది ఆటో డ్రైవర్లు వెనకడుగు వేస్తున్నారు. డ్రైవర్లకు అవగాహన కల్పించేందుకు కార్యాలయాల్లో వీడియో ద్వారా పరీక్షా ప్రశ్నావళిని ప్రసారం చేస్తున్నారు. ఇవి వింటే తప్పనిసరిగా పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తారని ఎంవీఐ అధికారులు చెబుతున్నారు. ఆటో డ్రైవర్లలో నెలకొన్న భయాందోళనలు పోగొట్టేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణికులను తరలించే వాహన చోదకులకు ఎనిమిదో తరగతి విద్యార్హతను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 60కి.మీ.పరిధిలో ప్రయాణీకులను తరలించే ఆటో డ్రైవర్ల నుంచి అఫిడవిట్‌ను విద్యార్హతగా స్వీకరించి లైసెన్సు జారీ చేసేందుకు రవాణాశాఖ చర్యలు చేపట్టింది.

EENADU SMART DISPLAY
Only on Thursday
ECONOMICAL • EFFECTIVE

APPOINTMENTS
ఉద్యోగావకాశాలు

WALK-IN-INTERVIEW
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED
REQUIRES ASSISTANTS FOR BUSINESS DEVELOPMENT FOR OUR TIRUPATI BRANCH.
Male graduates with pleasing personality below 30 years of age with 2/3 years of experience. Candidates having valid two (2) wheeler driving licence are preferred. The above posts are mainly field oriented.
Fresh graduates also can attend for Trainee position.
Please attend WALK-IN-INTERVIEW ON 18th AUGUST, 2017 (FRIDAY) AT OUR TIRUPATI BRANCH from 10.00 A.M. to 4.00 P.M. alongwith latest Resume, Xerox copies of certificates / testimonials, Aadhaar Card, Pan Card and recent colour passport size photograph at the following address :
The Branch Manager,
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED
D.No.18-1-502, 1st Floor, K.T. Road, Opp: SBI Tilak Road
TIRUPATI - 517 501.
Ph. No 2224700 / 2227400

మియోట్ – 1000 పడకల మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి
63 ప్రత్యేక విభాగాల సేవలు నిర్వహించగలదు
MIOT International
స్పెషల్ కార్డియాక్ హెల్త్ చెకప్ ప్యాకేజీ @ Rs.999/-
19.08.2017
(9am-5pm)
కవర్ అయ్యే టెస్టులు
• 2డి ఎకో • ఈసిజి • లిపిడ్ ప్రొఫైల్ • బిఎమ్ఐ • రక్తపోటు
• ఫాస్టింగ్ మరియు పిపిజి • హెచ్‌బి • యూరియా • క్రియాటిన్
Dr. Gopal Murugesan
M.S, M.ch, MRCS (EDIN)
Cardio-thoracic Surgeon
ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరి
MIOT ఇంటర్నేషనల్ - తిరుపతి ఇన్ఫర్మేషన్ సెంటర్
గ్రౌండ్ ఫ్లోర్, 20-1-171/C, వై.వి.ఎస్. టవర్స్, తిరుమల బైపాస్ రోడ్ న్యూ కొర్లగుంట జంక్షన్, తిరుపతి - 517501
వేళలు: ఉదయం 09.00 - సాయంత్రం 5.00 గంటలకు
మొబైల్: +91 7095385111 , +91 7095385222, +91 7095385333
Email: tic@miothospitals.com



అడిగేవాడు.. అడ్డుకునేవారు కరవై కొందరి అక్రమం పరిధులు దాటుతోంది. ఏకంగా ఐఏఎస్‌ల సంతకాలే ఫోర్జరీ జరుగుతోంది. వారి ప్రమేయం లేకుండానే తప్పులు జరిగిపోతున్నాయి. కొందరు బరితెగించి రైతుల నోట్లో మట్టి కొట్టి.. తిరుపతి రైతు బజారులో అక్రమ బాగోతానికి తెర లేపారు. దుకాణాల కేటాయింపుల నిబంధనలకు పాతరేసి.. దందా చేస్తున్నారు. అక్రమానికి అధికారగణం తోడైంది. ఇప్పుడా అవినీతి కథకు మలుపు తిరిగి విజిలెన్స్ దృష్టికి వెళ్లింది. కథలోని పాత్రధారుల పని పట్టేందుకు విజిలెన్స్ అధికారులు సన్నద్ధం అవుతున్నారు. గురువారం తిరుపతికి రానున్న రైతుబజార్ల సీఈవో బీవీ రమణ మూర్తి దీనిపై దృష్టి పెడితే అసలు దొంగలెవరో దొరుకుతారు.

- ఈనాడు, తిరుపతి, న్యూస్‌టుడే, తిరుపతి(తాతయ్యగుంట)

సంతకంపైనే అనుమానం

2014లో రైతుబజార్లో రెండు దుకాణాల కేటాయింపు విషయంలోనే కథ నడుస్తోంది. కొందరు వ్యక్తులు ఏకంగా దుకాణాలను జాయింట్ కలెక్టర్‌రే కేటాయించినట్లు అప్పటి ఐఏఎస్ అధికారి సీహెచ్.శ్రీధర్ సంతకంతో కూడిన కాపీను ఎస్టేట్ అధికారికి ఇచ్చి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తించారు. అసలు ఆ సతంకం ఎవరిదీ..? దోషులు ఎవరు..? ఐఏఎస్ అధికారి సంతకం ఎలా పెట్టారు..? ఎలాంటి తేదీ, స్టాంపు లేకుండా ఒక సాధారణ సంతకంతో దుకాణం కేటాయింపునకు ఎలా అనుమతిచ్చారు..? అనే అంశాలు ప్రశ్నగా మారాయి. అసలు విషయాన్ని బయటకు తీసేందుకు విజిలెన్స్ అధికారులు సిద్ధం అవుతున్నారు.

అక్రమాల 'బజారు'

జిల్లాలోని తిరుపతి రైతుబజారు పెద్దది. ఆర్‌సీ రోడ్డులో ఉన్న అక్కడకు వెళ్లి చూస్తే రైతుల దీనగాథ కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. కూరగాయలు అమ్ముకోవల్సి వారు కటిక నేలపై కూర్చొని కనిపిస్తారు. రైతుబజార్లోకి ఏదైనా వాహనం వెళితే వీరంతా తమ సరకులు తీసుకొని బయటకు రావాల్సిందే. అది వెళ్లాక కూరగాయలు అమ్ముకుంటూ కనిపిస్తారు. వర్షాకాలం, ఎండాకాలంలో వీరి వెతలు వర్ణనాతీతం. రైతులు ఇలా రోడ్డున పడటానికి.. వారికి దుకాణాలు కేటాయింపులు లేకపోవడానికి వెనుక చాలా కథలున్నాయి. ఇక్కడ మొత్తం చిన్నాపెద్దవి కలిపి 50 దుకాణాలున్నాయి. సుమారు 15 బియ్యం, కిరణా దుకాణాలు ఉన్నాయి. మిగిలిన 20లో ఐకేపీ, మహిళా సంఘాల, సీఎంఈవై గ్రూపులకు కేటాయించారు. మిగిలిన 15 దుకాణాలు రైతులకు ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుబజార్లో కేవలం నామమాత్రంగా ఒకటి లేదా రెండు దుకాణాలకే అనుమతి ఉంటుంది. ఇక్కడ ఏకంగా 15 దుకాణాల వరకు ఉన్నాయి. ఇక ఐకేపీ, సీఎంఈవై గ్రూపులకు చెందిన దుకాణాలు సైతం వేరే వ్యక్తులు నిర్వహించుకుంటున్నారు. చేసేది లేక మిగిలిన ప్రదేశంలో కిందనే రైతులు కూరగాయలు అమ్ముకుంటున్నారు.

ఆ రెండు దుకాణాల అనుమతి ఎలా..?

2012లో రైతుబజార్లలో దుకాణాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం జీవో నంబరు 29 తీసుకొచ్చింది. ప్రతి రైతుబజారుకు ఒక ఎస్టేట్ అధికారిని నియమించింది. జీవో రాకముందే తిరుపతి రైతుబజార్లో బేరివీధికి చెందిన ఓ చౌకడిపో డీలరుకు బియ్యం దుకాణం ఉండేది. ప్రభుత్వం కావాలనే అప్పట్లో ఆయన డీలరును ప్రోత్సహించి దుకాణాన్ని ఏర్పాటు చేయించింది. ప్రభుత్వ ఆర్థికపరమైన లబ్ధి పొందని వారెవరూ అర్హులుకాదని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. 2014లో తిరుపతి రైతుబజార్లో మరో 2 దుకాణాల కేటాయింపు అంతుబట్టని విధంగా జరిగింది. అప్పటికప్పుడు జాయింట్ కలెక్టరు సంతకంతో బేరివీధికి చెందిన చౌకడిపో యజమాని కుమారుడికి ఆ రెండు దుకాణాలు జాయింట్ కలెక్టరు కేటాయించినట్లు ఒక ఆధీకృతపత్రం తీసుకొచ్చారు. దీనికి అప్పటి ఎస్టేట్ అధికారి, మార్కెటింగ్ ఏడీల అండదండలు పుష్కలంగా ఉండటంతో ఏకంగా జాయింట్ కలెక్టరు సంతకంతో ఒక కాగితం పుట్టుకొచ్చినట్లు సమాచారం. కనీసం ఏడీ స్థాయి అధికారి సంతకం కూడా లేకుండానే నేరుగా సంతకంతో దుకాణం కేటాయించారని తెలిసింది. ఇప్పుడు ఆ కాగితంపైనా చర్చ నడుస్తోంది. కనీసం దుకాణం కేటాయింపు విషయంలో నోట్‌ఫైల్ కూడా మార్కెటింగ్ అధికారుల వద్ద లేదు.

ఐఏఎస్ అధికారి సంతకం ఫోర్జరీ?

తిరుపతి రైతుబజార్లో అక్రమార్కులు

ఇష్టానుసారం దుకాణాల కేటాయింపు

నేడు తిరుపతికి రానున్న రైతుబజార్ల సీఈవో రమణకుమార్

రూ.లక్షలు జేబులోకి...

ప్రస్తుతం రైతుబజారులో నడుస్తున్న దుకాణాల్లో నాలుగు దుకాణాలు ఒకే ఇంట్లో ఉన్న తండ్రీకొడుకులవి. అసలు ఇదే నిబంధనలకు విరుద్ధం. 2012 జీవో రాకముందు ఏర్పాటు చేసుకున్న దుకాణాలు రెండు అయితే... ఫోర్జరీ సంతకాలతో రెండు దుకాణాలు తెరిచినట్లు ఆరోపణలున్నాయి. అవి కూడా వీరు నిర్వహించడం లేదు. బయటి వ్యక్తులకు నెలకు రూ.10వేలకు అద్దెకు ఇచ్చారు. నాలుగు దుకాణాలపై నెలకు రూ.40 వేలను జేబులో వేసుకుంటున్నట్లు తెలిసింది. గతంలో రైతుబజారు ఎస్టేట్ అధికారిగా పనిచేసిన వ్యక్తి ఆధ్వర్యంలో అక్రమాలు జరిగినట్టు సమాచారం. గతంలో రైతుబజార్లోని అనధికారిక దుకాణాలను తొలగించాలని మార్కెటింగ్ కమిషనర్ మల్లికార్జునరావు చెపి.. వెంటనే రంగంలోకి దిగాలని సూచించారు. ఆయన మాటలను ఎవరూ పట్టించుకోలేదు.

రాజకీయ అండదండలు...

ఈ అవినీతి వ్యవహారంలో అధికారపార్టీ నేతల ప్రమేయం ఉన్నట్లు స్పష్టమవుతోంది. కొందరు నేతలు దుకాణాల కేటాయింపును తమ అనుచరులకే అనధికారికంగా కట్టబెడుతున్నారనే ఆరోపణలున్నాయి. అధికార పార్టీ నేతలమంటూ ఏకంగా మార్కెటింగ్ అధికారులను బెదిరించే స్థాయి వరకు కొందరు నేతలు వచ్చారు.

నాకు తెలియదు.. ఏడీని అడగండి

అక్రమ దుకాణాల కేటాయింపు, ఇతర విషయాలు నాకు తెలియదు. నేను బాధ్యతలు తీసుకొని సంవత్సరం అవుతోంది. ముందున్న కాగితాలేవీ నా దగ్గర లేవు. ఏదైనా ఉంటే మా ఉన్నత అధికారులను అడగండి. కేవలం నా బాధ్యతల వరకే చూసుకుంటున్నా.

- అక్తర్ షరీఫ్, ఇన్‌ఛార్జి ఎస్టేట్ అధికారి, తిరుపతి రైతుబజారు

జాయింట్ కలెక్టరుకు నివేదిక ఇస్తాం

రైతుబజారులోని అనధికారిక దుకాణాలను తొలగించడం మా వల్ల కాలేదు. మీడియాగా మీరు తొలగించండి. మేం చూస్తాం. దీనిపై మేం చేయాల్సింది చేస్తాం. జాయింట్ కలెక్టరుకు నివేదిక ఇస్తాం. అన్నీ ఆయన చూసుకుంటారు.

- ఇందుమతి, ఇన్‌ఛార్జి ఏడీ, మార్కెటింగ్

మునగలపాళెంలో అమరవీరుల స్తూపం ఆవిష్కరణ

అధికారుల నిర్లక్ష్యంతోనే విషాదం

మునగలపాళెం (ఏర్పేడు), న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే చరిత్రలో నిలిచే పెనువిషాదం ఏర్పడిందని రాస్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి, పద్మశ్రీ మునిరత్నంనాయుడు అన్నారు. ఏప్రిల్ 21న ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తూ మండలంలోని మునగలపాళెంకు చెందిన 12 మంది అన్నదాతలు మృతిచెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే అమర వీరుల త్యాగానికి చిహ్నంగా స్వర్ణముఖినది ఒడ్డున గ్రామస్థులు నిర్మించిన అమరవీరుల స్తూపాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఇందులో భాగంగానే మొదట స్తూపానికి పూజలు నిర్వహించి మృతిచెందిన అన్నదాతలకు జోహార్లు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మునగలపాళెం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయన ప్రసంగిస్తూ ప్రతినీటి బొట్టును ఒడిసిబట్టి భూగర్భ జలాలను పెంపొందించాలనే లక్ష్యంతో రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలు కిందట స్వర్ణముఖినదిలో భూగర్భచెక్‌డ్యాంలు నిర్మించినట్లు తెలిపారు. ఇసుక అక్రమ వ్యాపారం అధికంగా మారడంతో తాము నిర్మించిన చెక్‌డ్యాంలు కనుమరుగై కరవు తలపిస్తోంది ఆయన వాపోయారు. ఇసుక తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామస్థులు ఏళ్లుతరబడి పోరాటాలు జరుపుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతోనే అప్యాయత, అనురాగాలతో కూడిన చిన్నపాటి గ్రామంలో 12 మంది మృతిచెందాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. తెదేపా సీనియర్ నేత బాలాజినాయుడు మాట్లాడుతూ కొందరు స్వార్థపరులు సంపాదనే ధ్యేయంగా ఇసుకను తరలించడంతోనే చరిత్రలో మరుపురాని ఘోర విషాదం ఏర్పడిందన్నారు. తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లిలు ఇలా ఏ బంధాన్ని వదలకుండా మృత్యువు కబళించడంతో గ్రామమే వల్లకాడుగా మారిందని వాపోయారు. ఇందులో భాగంగానే గ్రామంలో అనాథలైన ఇద్దరు చిన్నారులను బాపూజి విద్యాసంస్థల్లో ఉచితంగా విద్య అందజేసి ఆదుకుంటున్నట్లు వివరించారు. అనంతరం మూలకండ్రిలోని ఓ సూరమ్మ ఆలయం తరపున 500మందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌నాయుడు, మోహన్‌నాయుడు, శంకర్‌నాయుడు, వెంకటరత్నంనాయుడు, గిరినాయుడు, పలువురు పెద్దలు పాల్గొన్నారు.







అమరవీరుల స్తూపాన్ని ఆవిష్కరిస్తున్న 'రాస్' ప్రధాన కార్యదర్శి మునిరత్నంనాయుడు, మృతిచెందిన తల్లిని స్మరించుకుంటూ దూపం వెలిగిస్తున్న చిన్నారి

ఈనాడు పెళ్లిపందిరి.నెట్
ఆగష్టు 27న కర్నూలులో
వీరశైవ లింగాయత్ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ కర్నూలులో పరిచయ వేదిక నిర్వహిస్తుంది. రిజిస్ట్రేషన్స్ దిగువ చిరునామాల్లో / ఆన్‌లైన్ www.eenadupellipandiri.net లో కూడా చేసుకోవచ్చు.



వేదిక : అవోప సేవ సదన్, BSNL క్వార్టర్స్ ఎదురుగా, సుంకేశుల రోడ్, రోజా స్ట్రీట్, కర్నూలు
తేది : ఆగష్టు 27, 2017 ఆదివారం
సమయం : ఉదయం గం. 9:00 ల నుండి

వీరశైవ లింగాయత్ వధూవరుల వివాహ పరిచయ వేదిక

10% Discount ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 17-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఫోన్ : 8008551140
40/319-1, ఈనాడు ఆఫీస్, 1వ అంతస్తు, రాజ్ థియేటర్ ఎదురుగా, రాజ్ విహార్, కర్నూలు.

ప్రత్యేకతలివీ:-
- వధువు / వరుడు వారి ఇష్టాఇష్టాల పరిచయం.
- వధువు / వరుడు వివరాలతో కూడిన సి.డి. పంపిణీ.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 "కాంటాక్ట్ నంబర్స్" 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ వోచర్ అందచేయబడును.
- పరిచయ వేదికకు వచ్చిన వధువు/వరుడు తో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.
- రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2,100/- మాత్రమే.

ఈనాడు

(ఈ క్రింద ఇచ్చిన ఈనాడు కార్యాలయాలలో (ఉ॥ గం. 09.00 ల నుండి సాయంత్రం గం. 05.30 ల వరకు) వివరాలు నమోదు చేసుకోవచ్చు.) రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు / వరుడుల ఐ.డి. ప్రూఫ్ తీసుకురాగలరు.

ANANTAPUR : 8008551134 | KADAPA : 8008551141 | TIRUPATI : 9100058126 | NELLORE : 9704671294 | MAHABOOBNAGAR : 8008551130

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

తిరుపతి

బాలిక అదృశ్యం

గుడివాడ, న్యూస్‌టుడే : జూనియర్ ఇంటర్ చదువుతున్న బాలిక అదృశ్యమైన ఉదంతమిది. రెండో పట్టణ పోలీసుల వివరాల ప్రకారం తిరుపతికి చెందిన బాలిక విజయవాడ గోశాలలోని ఒక కార్పొరేట్ కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతోంది. ఇటీవల వరుస సెలవులను పురస్కరించుకొని రూమ్‌మేట్ అయిన గుడివాడ సత్యనారాయణపురానికి చెందిన బాలికతో కలిసి శుక్రవారం గుడివాడ వచ్చింది. ఆదివారం వారు ఎన్టీఆర్ స్టేడియాన్ని చూసేందుకు వెళ్లారు. అక్కడ మంచినీరు తాగి వస్తానని వెళ్లిన సదరు బాలిక తిరిగి స్నేహితురాలి వద్దకు రాలేదు. దీనిపై బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంటిబాబు తెలిపారు.

మంచిమాట



ఆదర్శాన్ని అంటిపెట్టుకునే ఉండండి. ముందుకుసాగండి. చిన్నచిన్న పొరపాట్లను పట్టించుకోకండి. కార్యరణరంగంలో దోషాలనే దుమ్ము రేగవలసిందే. దాన్ని భరించలేని సున్నిత మనస్కులను అస్త్రసన్యాసం చేయనీయండి.

– స్వామి వివేకానంద

తిరుపతి అభివృద్ధికి ముఖ్యమంత్రి హామీ

ఎమ్మెల్యే సుగుణమ్మ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుగుణమ్మ, చిత్రంలో తుడా ఛైర్మన్ నరసింహయాదవ్

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతిని అభివృద్ధి చేస్తానని ప్రకటిచడం అభినందనీయమని ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. బుధవారం తిరుపతిలోని ఆమె నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో తొలిసారిగా ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఎంతో కృషిచేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో జిల్లాతో పాటు తిరుపతి గురించి ప్రస్తావించి నిధులు కేటాయిస్తానని చెప్పడం విశేషమన్నారు. నగరంలో అర్హులకు నివాసాలను అందజేసేందుకు 15వేల ఇళ్లను మంజూరు చేశారన్నారు. శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కోసం రూ.67కోట్లను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వైకుంఠమాల రింగ్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. నగరాభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారన్నారు. నగరాన్ని స్మార్ట్ సిటీగా మార్చేందుకు కావాల్సిన పనులు ఊపందుకున్నాయన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించిన ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నగర అధ్యక్షుడు భాస్కర్, నాయకులు డాక్టర్ బీఎల్ సంజయ్, వి.విజయకుమార్, మందలపు మోహన్‌రావు, గుణశేఖర్‌నాయుడు, మస్తాన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా టెన్నిస్ టోర్నీ

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: తిరుపతిలో జరుగుతున్న అఖిల భారత దవేజి, కోడూరి కృష్ణమోహన్ స్మారక సీనియర్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో మెయిన్ డ్రా మ్యాచ్‌లు హోరాహోరిగా సాగుతున్నాయి. తిరుపతి నగరంలోని వివిధ క్రీడామైదానాల్లో జరుగుతున్న సింగిల్స్ మ్యాచ్‌ల ఫలితాలను తిరుపతి టెన్నిస్ అభివృద్ధి సంఘం నాయకులు మబ్బు వాసుదేవరెడ్డి, శ్రీరాములు బుధవారం ప్రకటించారు.

- 45 ఏళ్ల పైబడిన విభాగం: ఆర్ముగం(కర్ణాటక)6-1,6-1తో నగేష్(ఆంధ్రప్రదేశ్), అజమ్‌ఖారత్(మహారాష్ట్ర) 6-4,6-3తో మబ్బు వాసుదేవరెడ్డిపై, తులేశ్వర్ సింగ్(మేఘాలయా) 6-3, 6-1తో సుబ్రహ్మణ్యం(తమిళనాడు)పై నెగ్గారు. కన్నన్(తమిళనాడు)6-2, 6-2తో జనతాగిరి(ఆంధ్రప్రదేశ్)పై నెగ్గి తదుపరి రౌండుకు అర్హత పొందారు.
- 55 ఏళ్ల పైబడిన విభాగం: షషాంక్‌రత్(ఒడిస్సా) 10-8తో సూపర్ టై బ్రేకర్‌లో నాగరాజు(ఆంధ్రప్రదేశ్)పై, తులసిరాం(కర్ణాటక) 6-2,6-2తో రవిచంద్ర(తమిళనాడు)పై, పాల్‌మనోహర్(ఆంధ్రప్రదేశ్) 6-4,6-4తో విజయకుమార్(తెలంగాణ)పై గెలుపొందారు.
- 65 ఏళ పైబడిన విభాగం: డాక్టరు రామమోహన్‌రావు(హైదరాబాదు) 6-4,6-4తో రాధకృష్ణమూర్తి(ఆంధ్రప్రదేశ్)పై, గంగాధర్(ఢిల్లీ) సూపర్ టైబ్రేకర్‌లో పాండురంగయ్య(ఆంధ్రప్రదేశ్)పై, డాక్టరు సుదాకర్ రెడ్డి(ఆంధ్రప్రదేశ్) 6-3,6-3తో పద్మాలు(ఆంధ్రప్రదేశ్)పై, మదనమోహన్‌సింగ్(తెలంగాణ) 10-8 సూపర్ టై బ్రేకర్‌లో దవల్ పటేల్(గుజరాత్)పై మూడు గంటల పాటు పోరాడి నెగ్గారు.



టెన్నిస్ సీనియర్ క్రీడాకారులతో తిరుపతి టెన్నిస్ అభివృద్ధి సంఘం నాయకులు వాసుదేవరెడ్డి, శ్రీరాములు తదితరులు

ఆంధ్రా బ్యాంకు క్రెడిట్ కార్డు బీమా చెల్లింపు

తిరుపతి(వాణిజ్యం),న్యూస్‌టుడే: ఆంధ్రాబ్యాంకు ప్లాటినం క్రెడిట్ కార్డు పొందిన ఈఎస్పీ ముఖర్జీ కుటుంబానికి బీమా మొత్తం రూ.10లక్షల నగదును బుధవారం బ్యాంకు తిరుపతి డిప్యూటీ జనరల్ మేనేజరు గణపతిరావు మంజూరుచేశారు. ఈ మొత్తాన్ని ముఖర్జీ సతీమణి విజయలక్ష్మికి ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఆంధ్రాబ్యాంకు శాఖలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీజీఎం అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సహాయ జనరల్ మేనేజరు కృష్ణమోహన్, మేనేజరు వి.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




విజయలక్ష్మికి బీమా మొత్తాన్ని అందిస్తున్న ఆంధ్రాబ్యాంకు డీజీఎం గణపతిరావు















Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, శుభస్వీకరణ
లాంటి సమాచారం మీ సంబంధీకులందరికీ
తక్కువ సమయంలో తెలపాలంటే
తక్కువ ఖర్చుతో ప్రకటన కోసం
ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా
వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి.
Cell:80082 24529

తిరుపతి

రేపు జిల్లా త్రోబాల్ జట్ల ఎంపిక

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: జిల్లా త్రోబాల్ బాల బాలికల జూనియర్ జట్లను శుక్రవారం ఎంపిక చేయనున్నామని క్రీడా కార్యనిర్వాహక కార్యదర్శి సి.కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. తిరుపతి శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఉన్నత పాఠశాల క్రీడామైదానం వేదికగా ఎంపిక పోటీలు ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతాయన్నారు. పోటీలకు విచ్చేసే క్రీడాకారులు ఆధార్, స్టడీ సర్టిఫికేట్‌లు వెంట తీసుకురావాలన్నారు. 2000 జనవరి ఒకటో తేదీ తర్వాత పుట్టినవారు అర్హులన్నారు. పోటీల్లో గెలుపొందిన వారు ఈ నెల 20న విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు పంపుతామన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: రవాణా శాఖ అధికారులు చేపట్టిన లైసెన్సు మేళాను ఆటో, కారు, జీపు డ్రైవర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని భాజపా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రబాబు యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. స్థానిక స్విమ్స్, రామకృష్ణా డీలక్స్ కూడలిలోని ఆటో, జీపు, కారు డ్రైవర్లకు ప్రాంతీయ రవాణాశాఖ అధికారులు బుధవారం నుంచి చేపట్టిన లైసెన్సు మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లల్లో విద్యార్హత లేక నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్సు కలిగి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి వారికి విద్యార్హతతో పనిలేకుండా ట్రాన్స్‌పోర్టు లైసెన్సు ఇచ్చేందుకు అధికారులు సమయం ఇచ్చారని.. ఆలోగా లైసెన్సు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈఎస్ఐ రాష్ట్ర డైరెక్టర్ ఎన్.మోహన్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరాచారి, నగర అధ్యక్షుడు సుబ్బు, సుబ్రహ్మణ్యంశెట్టి తదితరులు పాల్గొన్నారు.



చిన్నపాటి వర్షానికే రహదారిపై చేరిన మురుగు



ప్రమాదకరంగా గేట్‌వాల్



కాలనీని సూచించే పలక దుస్థితి

కన్నీటి పట్టెడ..

☛ అధ్వానపు పారిశుద్ధ్యం ☛ రహదారులు బురదమయం
☛ పేరుగొప్ప.. సమస్యల దిబ్బ

న్యూస్‌టుడే, తిరుపతి(తాతయ్యగుంట)

ఉల్లిపట్టెడ.. నగరంలో ఓ కాలనీ ఇది.. పేరుకు తగ్గట్టు ప్రస్తుతం కాలనీవాసులకు కన్నీటిని తెప్పిస్తోంది.. కారణం అడుగడుగునా సమస్యలు తిష్ఠ వేయడమే.. చిన్నపాటి సమస్యలనూ అధికారులు పరిష్కరించలేని దుస్థితి.. పారిశుద్ధ్యం.. పరిశుభ్రత.. మురుగునీటి వ్యవస్థ.. చెత్త తరలింపు.. బురదమయమైన రహదారులు.. ఇలా ఎక్కడ చూసినా అధ్వానమే.. నగరంలో విలీనమైన ఎమ్మార్‌పల్లిలో అంతర్భాగమై సమస్యలతో కొలువుదీరిన కాలనీయే ఉల్లిపట్టెడ.

సమస్యలతో సతమతం..

తిరుపతి నగరపాలక సంస్థలో విలీనమైన మూడు పంచాయితీల్లో ప్రథమంగా ఎమ్మార్‌పల్లి పంచాయితీనే బాగుంటుంది. దీనికి ప్రధాన కారణం అక్కడ రాజకీయాలకు అతీతంగా చోటుచేసుకున్న అభివృద్ధే. విలీనమైన నాటి నుంచి నేటి వరకు సమస్యలన్నీ అలానే ఉండిపోయాయి. దీంతో కాలనీవాసుల సమస్యలు అన్నీఇన్నీకావు. ఎవరికీ చెప్పుకోలేక నిత్యం సతమవుతున్నారు. దీనిపై ఫిర్యాదులు చేయడం మినహా ఆశించిన ఫలితం లేకపోవడం విశేషం. ఎమ్మార్‌పల్లి, ఉల్లిపట్టెడ పరిధిలోని సరస్వతినగర్, శ్రీకృష్ణనగర్‌లో సుమారు 350 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఒకవైపు తీవ్ర దుర్గంధం.. మరోవైపు దోమల బెడద.. ఇంకోవైపు చిన్నపాటి చినుకులకు సైతం చెరువును తలపిస్తున్న రహదారులు.. వెరసి పలు సమస్యలతో స్థానికులు సతమతమవు తున్నారు. నెలల తరబడి మురుగునీటి కాలువలను శుభ్రపరచక మట్టి,చెత్తతో పూర్తిస్థాయిలో పూడిపోయాయి. వీటిపై పిచ్చిమొక్కలు మొలిచి కాలువ ఉందనే విషయమే తెలియడం లేదు. ఇక చెత్త, మట్టితో నిండిన కాలువల కారణంగా చిన్నపాటి చిరుజల్లులకు మురుగునీరు.. వర్షపునీరు ఏకమై రహదారులు జలాశయాలుగా మారడంతోబాటు బురదమయం అవుతున్నాయి. ఈ మురుగు నీటి కారణంగా రాకపోకలు కొనసాగించాలంటే పాదాచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల కురుస్తున్న తేలికపాటి చిరుజల్లులకు మురుగునీటితో రోడ్లు బురదమయమైనా అధికారులు ఎవరూ ఇటువైపు కన్నెత్తి చూడటమే లేదని స్థానికులు వాపోతున్నారు. అసలు ఇక్కడ అడుగుతీసి అడుగు వేయలేకున్నామని.. ప్రతిసారీ తామే సొంతంగా మనుషులను పెట్టి మురుగు తొలగించుకుంటున్నామని.. ఇది తమకు చాలా కష్టతరంగా మారిందని చెబుతున్నారు. కనీసం కాలనీలను సూచించే నామపలకలు పడిపోయి నెలలు గడుస్తున్నా పట్టించు కోలేదు. ఇది చాలు అధికారులు ఏమేరకు పనిచేస్తున్నారని చెప్పేందుకు అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలుషిత నీటి సరఫరా

కాలనీలో మూడునెలల క్రితం నీటి మళ్లింపు కోసం ఏర్పాటు చేసిన గేట్‌వాల్ ధ్వంసమై నీరు కలుషితం అవుతోందని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుకు అనుకుని ఉన్న ఈ గేట్‌వాల్ మూత పడిపోయి మురుగునీరు, వర్షపునీరు, మట్టి, చెత్త చేరి అధ్వానంగా మారిందని.. అసలు ఇది గేట్‌వాలేనా అని అనుమానాలు వస్తున్నాయని అంటున్నారు. తాము ఫిర్యాదు చేసినపుడు మాత్రం వస్తారు.. చూస్తారు.. వెళ్లిపోతారు.. అంతే అది మినహా సమస్యలను పరిష్కరించిన దాఖలాలే లేవని అంటున్నారు. ఫలితంగా తాగునీరు కలుషితమై వస్తోందని.. దానినే తాము తాగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిసిన సమయంలో దుర్వాసన వస్తోందని అంటున్నారు. దోమల కారణంగా అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఫిర్యాదు చేస్తే.. వారం ముందువరకు మాత్రమే ఫాగింగ్ చేశారని మళ్లీ పరిస్థితి మామూలేనని కాలనీ వాసులు చెబుతున్నారు. నిరాంటంకంగా దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్యలపై స్పందించాలి

నగరంలో అనేక సమస్యలను పరిష్కరిస్తున్న అధికారులు ఇక్కడి సమస్యలను పట్టించుకోవడంలేదు. మూడునెలలుగా గేట్‌వాల్ పడిపోయి కలుషిత నీరు వస్తోందని చెబుతున్నా కనీసం ఆలకించిన నాథుడే కరవయ్యాడు. దీంతో మురుగునీరు గేట్‌వాల్ ద్వారా నివాసాల్లోకి వచ్చేస్తోంది. గేట్‌వాల్ రోడ్డుకు ఆనుకుని ఉన్నందున ప్రమాదం జరిగే అస్కారం ఉంది.

-నారాయణరావు, తితిదే ఉద్యోగి, స్థానికుడు

చెరువులను తలపిస్తున్న రోడ్లు

చిన్నపాటి చినుకులకే రహదారులు మినీ చెరువులను తలపిస్తున్నాయి. ముఖ్యంగా మురుగునీటి కాలువలు నిండి ఆలయం వద్దకు చేరిన ప్రతిసారి మనుషులను పెట్టి శుభ్రం చేయించుకోవాల్సి వస్తోంది. ఇలా ఎన్నిరోజులు చేసుకోవాలి. అధికారులకు ఫిర్యాదు చేస్తే వస్తారు.. పనిచేసి వెళ్లిపోతున్నారు.

-సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ ఉద్యోగి, స్థానికుడు

తిరుపతి సినిమా

ప్రతాప్ - నేనే రాజు నేనే మంత్రి
జయశ్యామ్- జయ జానకీ నాయక
విఖ్యాత్- లై
బిగ్‌సినిమా- లై
వేల్‌రామ్స్- నేనేరాజు నేనేమంత్రి
జగత్- ఫిదా
శ్రీనివాస- నక్షత్రం
కృష్ణతేజ- నేనేరాజు నేనేమంత్రి
సంధ్య - లై
సీవీఎస్- నక్షత్రం
మినీ ప్రతాప్- ఫిదా
శ్రీనివాసతేజ- టైలేట్ (హిందీ)
పీజీఆర్- జయ జానకీ నాయక
తేజ - గౌతమనంద
ఐ.ఎస్.మహల్- శమంతకమణి
పళణి- జయ జానకీ నాయక


శుభస్వీకరణ
శ్రీ వై.మునికృష్ణయ్య గారు
5-8-2017న స్వర్గస్థులైనారు. తదుపరి
17-8-2017 గురువారం ఉ॥ 10 గం॥లకు
పుత్తూరు (మం) ఎగువగూళూరు
మా స్వగృహం నందు కర్మక్రియలు
జరుగునని తెలియజేయడమైనది.
శ్రీ వై.మునికృష్ణయ్య
Rtd AEO, TTD
అల్లుడు: పి.సుబ్రమణ్యం
డైరెక్టర్, ఎంప్లాయిస్ బ్యాంక్, టిటిడి
9440424010


Y (Why) అంటే ఆంగ్లములో ప్రశ్న???
దళిత సమస్యలను ఎదిరించి ప్రశ్నించిన వారు
A questionnaire
M అంటే ముందుండి నడిపించే, మరువలేని,
మన్ననలను పొందిన మహనీయుడు
A Spear head
K అంటే కలము, ఖడ్గము, కనికరము,
దళిత సమస్యలకు పై మూడింటిని
ఉపయోగించమన్న కలగలుపు
తనమున్నవారు.
A power of three weapons
కనుమరుగైన, కనిపిస్తున్నారు నా మనసుకున్న కన్నులలో....
శోకతప్త హృదయంతో.... మిత్రుడు...
Solomon DB CHENJI Indian Legal Service,
Legal Advisor to Govt. of India, New Delhi
Children: Ujwala, Utkala, Soujanya and Shyam Chenji. sdbchenji@gmail.com

3 DAYS EXHIBITION
GRAND OPENING TOMORROW
VIVAAH COLLECTIONS
Parinaya™
EXHIBITION & SALE

SINDHURA KALYANA MANDAPAM
Next to Reliance Mart, Renigunta Road, Tirupati
FRI 18 SAT 19 SUN 20 AUG 2017 10am-9pm
Designer Blouses, Designer & Pattu Sarees, Precious & Semi Precious Jewellery Fashion & Life Style Products
ENTRY FREE 9441183981

హెచ్చరిక

మా కక్షిదారుడైన శ్రీ ధూసి నాగరాజు శర్మ మేనేజింగ్ డైరెక్టర్ మన్వంత్ర యానిమేషన్ ప్రైవేట్ లిమిటెడ్, తిరుపతి వారి ద్వారా ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ ఫోటోలోని వి.రాజా నాయుడు (వి. రాజా అలెక్స్ నాయుడు) S/o. వి. వరద రాజులు నాయుడు అను అతను ఇదివరలో నా కక్షిదారు క్రింద ఉద్యోగం చేస్తూ అనేకములైన అవకతవకలు / మోసాలు చేసినందున సదరు ఉద్యోగం నుండి తొలగించుడమైనది. కానీ సదరు వి.రాజా నాయుడు మా కంపెనీ పేరు చెప్పి లోగడ చాలా మోసకృత్యములకు పాల్పడటమేగాక, ఇప్పటికీ కంపెనీ పేరున ఇతరులను మోసంచేయుచున్నాడని తెలియచున్నది. కావున సదరు వి.రాజా నాయుడుతో ఏవరైనా కంపెనీ పేరున వ్యాపారలావాదేవీలు లోగడ చేసి యున్ననూ , ఇకమీదట చేసిననూ మా కక్షిదారునికి ఎటువంటి సంబంధంగానీ, బాధ్యతగానీ లేవు. అట్లు చేసిన యెడల నా కక్షిదారు తీసుకోగల యావత్తు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.
I.GURUSWAMI B.Com., L.L.R, Advocate.,
D.NO: 8-65A, ROYAL NAGAR, RC ROAD,TIRUPATI. Ph-9885 017937

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35328 80082 34889
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు ఈ నెంబరుకు ఫోన్ చేయండి 91771 11035 80085 97619
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీ కు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

నేడు దేవాదాయ శాఖ మంత్రి రాక

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఎం. మాణిక్యాలరావు గురువారం శ్రీకాళహస్తికి రానున్నారు. ముక్కంటి ఆలయానికి సమీపంలోని భరద్వాజతీర్థంలో వంద గదుల వసతి సముదాయాన్ని నిర్మించేందుకు భూమి పూజ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి హాజరుకానున్నారు. ఈ మేరకు ఆలయ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.

ఒంటిమిట్ట కోదండరామాలయంలో పవిత్రోత్సవాలు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదే పరిధిలోని కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో ఈ నెల 21నుంచి 24వరకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. 21న విష్వక్సేనారాధన, అంకురార్పణంతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయి. 22 ఉదయం చతుష్టానార్చాన, పవిత్ర ప్రతిష్ఠ, సాయంత్రం పవిత్ర హోమం నిర్వహిస్తారు. 23 ఉదయం పవిత్ర సమర్పణ, సాయంత్రం పవిత్రహోమాలు జరగనున్నాయి. 24న పూర్ణాహుతి, పవిత్ర వితరణ కార్యక్రమాలు చేపడతారు. ఏడాదిలో తెలిసీ తెలియక జరిగే దోషాల నివారణకు పవిత్రోత్సవాలను నిర్వహిస్తారు. దీనిలో భాగంగా.. తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS





BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే - మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥పై॥ ✆ 97052 98333.

అనంతపురంలో విజయవంతంగా సాగుతున్న ప్రముఖ గ్లోబల్ స్కూల్‌కు పెట్టుబడులు కావలెను. పెట్టుబడి సురక్షితం, ఖచ్చితమైన ఆదాయం. సంప్ర॥ ✆ 8125806073.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, సెల్: 99593 98108 (నో ఛార్జెస్).

EDUCATION

COACHING CENTRES

ఉచితశిక్షణ - DDU - GKY ద్వారా చిత్తూరు / కడప జిల్లాల్లోని యువతకు ఫార్మసీ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చి, వారికి హాస్టల్, భోజనం సౌకర్యం ఉచితంగా కల్పించబడును. సం॥ ద్వయిత్ ఇన్‌ఫ్రాటెక్. 85000 90321, 73306 13155.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

REAL ESTATE

PLOT FOR SALE

ఆఫర్... ఆఫర్... బంఫర్ ఆఫర్
భూమిత్ర రియల్ ఎస్టేట్ వారి శ్రావణ మాసపు బంఫర్ ఆఫర్
తిరుపతి సి. రామాపురం నుండి వెంకట్రామాపురం వెళ్ళే తారు రోడ్డుకి అనుకున్న మా తులసీ గార్డెన్స్ ప్రెస్టేజియస్ తుడా ఫైనల్ అప్రూవడ్ లే అవుట్ నందు 100% వాస్తు, బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ గల PLOTS అమ్మకమునకు కలవు. ఆఫర్: 17, 18, 19 తేదీలలో ప్లాట్ బుక్ చేసుకొని నెలలోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ మరియు 20 గ్రా॥ ల బంగారం ఫ్రీ
3 days Only.
Marketing by BHUMITHRA REAL ESTATE #20-3-89/4, Opp: CPR Apartment, Near KEYS VIHAS HOTEL, TML BY PASS ROAD, TPT
Cell: 98855 48822, 95055 78443

JOBS

WANTED 1. Office Asst. (M/F) Computer Knowledge. 2. Male Candidates for Working in Factory. Qua: With (or) Without ITI. CTR. ✆ 94407 60621.

విజయ ఆయిల్‌వారి (AP Oil Fed) C & F Agent అయిన M/S. Sai & Co, తిరుపతివారికి Tally, GST లో అనుభవం గల అకౌంటెంట్ (Male) కావలెను. (Full Time). ✆ 96181 40149, 93932 99996.

అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ ఇన్‌స్టిట్యూట్‌కు మార్కెటింగ్ మరియు Teaching Emplyees కావలెను. Training ఇవ్వబడును. ✆ 77993 96879.

తిరుపతి, లీలామహల్ సర్కిల్ ప్రక్కన, ఇండియన్ ఆయిల్, L.V. ఫిల్లింగ్ స్టేషన్, పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. Q: 10th & ఇంటర్. సంప్రదించవలసిన నెం. 96184 99405.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

SSC, ఇంటర్, డిగ్రీ P/F అయిన 15 మంది యువకులకు ఉద్యోగాలు, మంచి జీతం, వసతి కలదు. వయస్సు: 28 సం॥ లోపల. ✆ 81431 90435

ప్రముఖ మ్యారేజ్‌బ్యూరోలో Male/ Female టెలికాలర్స్ జాబ్ చేయుటకు అర్జెంటుగా కావలెను. నెలకు 10 నుండి 20 వేలకు పైగా జీతం + ఇన్సెంటీవ్స్. 9502839095.

శ్రీబాలాజీ ఉడ్‌సైడ్ A/c రెస్టారెంట్, SVC ఏరియా, తిరుమలనందు క్యాషియర్స్, కెప్టెన్స్, వెయిటర్స్, క్లీనర్స్ కావలెను. ✆ 90002 02795, 94402 77720.

శ్రీవేంకటేశ్వర మ్యారేజెస్‌నందు పనిచేయుటకు అనుభవం కలిగిన కంప్యూటర్ తెలిసిన మహిళ మరియు పార్ట్‌నర్‌షిప్ కొరకు మహిళలు కావలెను. తిరుపతి. ✆ 87904 60579.

FUTURRE డిఫెన్స్ అకాడమినందు పనిచేయుటకు PET మాస్టర్లు- 5 మంది కావలెను. విద్యానగర్ కాలని, తిరుపతి. ✆ 90524 20617, 96404 07198.

రాఘవ ఆటోఫైనాన్షియర్స్‌లో ఆఫీసు స్టాఫ్‌గా M/F సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం కలవారికి ప్రాధాన్యత. Age: 20- 35 లోపు. ✆ 99591 15206, 91009 27407.

MARKETING / SALES

Wanted Marketing Agents in Tirupati. Qual: Inter/ Degree Salary: 8000/month Contact: 9550166678

తక్కువ ఖర్చుతో... ప్రతి రోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి
5 లైన్ల ప్రకటన రూ. 275/- మాత్రమే
జి.ఎస్.టి. 5% అదనం
వాహనాలు అమ్మకం.. ఉద్యోగాల భర్తీ... ఇళ్ళు, ప్లాట్లు, స్థలాలు, అమ్మకాలు... కొనుగోళ్ళు... ఇళ్ళు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు....
వివరాలకు:
తిరుపతి
80087 09799
80085 97619
9177111035
చిత్తూరు
80087 09804
మదనపల్లి
8008001768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



ఘుమఘుమలాడే కమ్మని వంటకాల తయారీ..!

'ఈనాడు', 'ప్రియ' సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

'ఓట్స్ మూంగ్‌దాల్ టిక్కీ', 'జోద్‌పురి వెజ్ పులావ్', 'సోయా చంక్స్ కర్రీ', 'స్పినాచ్ అండ్ కార్న్ ఛీజీ శాండ్‌విచ్'.. పేర్లు చదువుతుంటేనే నోరూరిపోతోంది కదూ..! మరి, ఇలాంటి ఎన్నో వంటలు మరింత రుచిగా మనమే స్వయంగా తయారు చేసుకోగలిగితే?? అంతకంటేనా?? అయితే 'ఈనాడు', 'ప్రియ' సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే 'ఘుమఘుమలాడే కమ్మని వంటకాల తయారీ' శిక్షణ కార్యక్రమానికి హాజరైతే సరి..!

కార్యక్రమ వివరాలు:

- శిక్షణ తేదీ: ఆగస్టు 19 (శనివారం)
- సమయం: ఉదయం 9.30గం॥ నుంచి మధ్యాహ్నం 12.30గం॥ వరకు
- వేదిక: సూర్యప్రతాప్ కల్యాణ మండపం, కట్టమంచి, చిత్తూరు.
- ఈ కార్యక్రమానికి సంబంధించి మరిన్ని వివరాలకు 8008551050 నంబర్లో సంప్రదించగలరు. (ఉదయం 9గం॥ నుంచి సాయంత్రం 5గం॥ వరకు)
- ఈ కార్యక్రమంలో పాల్గొనదల్చిన వారు TPT1 అని టైప్ చేసి మీ పూర్తి పేరు టైప్ చేసి 56263579కి SMS చేయండి.

గమనిక:

- ఈ కార్యక్రమానికి స్త్రీ, పురుషులిరువురూ ఆహ్వానితులే..!
- కార్యక్రమంలో పాల్గొనేవారు వేదిక వద్ద ఏర్పాటుచేసే 'ప్రియ' ప్రత్యేక కౌంటర్‌లో వారికవసరమైన ఉత్పత్తులు కొనుగోలు చేయచ్చు.
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రియ రైస్‌రిచ్ గోల్డ్ వారి బహుమతులు అందజేయబడతాయి.
- లక్కీడ్రాలో గెలుపొందిన విజేతలకు ప్రియ రైస్‌రిచ్ గోల్డ్ వారి తరపున ప్రత్యేక బహుమతులు అందజేయబడతాయి.

నేత్రపర్వం.. స్కంధుని తెప్పోత్సవం

రథంపై స్వామి రాజసం


శ్రీవళ్లీ, దేవసేన సమేతంగా రథంపై ఊరేగుతున్న సుబ్రహ్మణ్యస్వామి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి కుమారస్వామి తెప్పోత్సవ వైభవం ఆద్యంతం కమనీయంగా సాగింది. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవళ్లీ, దేవసేన సమేతుడైన షణ్ముఖునికి విశేష అలంకరణలు చేపట్టారు. ప్రత్యేక పుష్పాలు, వివిధ ఆభరణాలు, పట్టువస్త్రాలతో సర్వాలంకృతంగా సిద్ధమైన ఉత్సవ మూర్తులను ముక్కంటి ఆలయం నుంచి ఊరేగింపుగా నారదపుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ఉభయదేవేరీ సమేతుడైన కుమారస్వామిని భక్తుల జయజయధ్వానాలపై తెప్పోత్సవానికి సిద్ధం చేసిన తెప్పలపై అలంకరించారు. మేళతాళాలు, భక్తుల హరోహర అంటూ శరవణభవుడి నామస్మరణల మధ్య తెప్పోత్సవ వైభవం ఘనంగా జరిగింది. ఈ విశేషోత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీక్షా గురుకుల్ వరదాగురుకుల్ నేతృత్వంలో ఉత్సవమూర్తికి విశేష కైంకర్యాలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యనాయుడు, ఈవో భ్రమరాంబ, సభ్యులు రమేష్, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం శ్రీవళ్లీ, దేవసేన సమేతుడైన కుమారస్వామి రథంపై ఊరేగారు. ఆడికృత్తిక తరవాత రోజున రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం జరపడం సంప్రదాయంగా వస్తోంది. రథోత్సవాన్ని పురస్కరించుకుని మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఉత్సవమూర్తుల ఊరేగింపు మహోత్సవం ఆద్యంతం ఘనంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

లక్ష కుంకుమార్చనకు ఏర్పాట్లు పూర్తి

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరాలయంలో శ్రీకామాక్షి అమ్మవారికి ఈ నెల 18న లక్ష కుంకుమార్చన నిర్వహించను న్నట్లు తితిదే అధికారులు బుధవారం తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, సంకల్పంతో కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఉదయం 8.30గంటల నుంచి 11.30గంటల వరకు మొదటి విడత కుంకుమార్చన, నైవేద్యం, హారతి ఉంటాయి. సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు రెండో విడత కుంకుమార్చన, నివేదన, దీపారాధన, హారతి, తీర్థప్రసాదాల పంపిణీ ఉంటుంది. సాయంత్రం ఆరున్నర గంటల నుంచి రాత్రి 9.30గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులు తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో గృహస్థులు రూ.200 చెల్లించి పాల్గొనవచ్చు. ఈ సందర్భంగా తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

చంద్రగిరి కోటలో చరిత్రాత్మక ప్రదేశాల పరిశీలన

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: చంద్రగిరిలోని చరిత్రాత్మక ప్రదేశాలను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ సందర్శించారు. ఇందులో భాగంగా అమరావతి చరిత్ర, సంస్కృతి అధ్యయన కమిటీ సభ్యులు డాక్టర్ రంగనాయకులు, ఆచార్య కిరణ్‌క్రాంతి చౌదరి బృందంతో కలిసి ఆయన అక్కడ కలియతిరిగారు. మండలంలోని మల్లయ్యపల్లె కొండల్లో క్రీపూ. 500సంవత్సరాల క్రితం నిర్మించిన బృహత్ సమాధులను సందర్శించారు. ఆ తర్వాత పది కిమీ మేర ట్రెక్కింగ్ చేసి చంద్రగిరి కోట సౌందర్యాలను తిలకించారు. అంతకుముందు తిరుమలలోని శిలాతోరణం, ఎస్వీ మ్యూజియం, తితిదే పరిపాలనా భవనం సమీపంలో తితిదే పుస్తక ప్రదర్శనశాలను ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కోడూరు బాల సుబ్రమణ్యం, నాయకులు రాజారెడ్డి, ప్రమోద్, రమణ తదితరులు పాల్గొన్నారు.



చంద్రగిరి కొండపై పరకాల ప్రభాకర్ బృందం

మార్పు.. అక్రమాల కూర్పు!

అక్రమాల్లో కొన్ని..

● చిత్తూరు గంగనపల్లెలో నివాసం ఉండే లోకనాథం జన్మభూమి కార్యక్రమంలో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈయనకు జేఏపీ108506700156 నంబరుతో కార్డు మంజూరైంది. మొన్నటి వరకు చౌకదుకాణం నుంచి బియ్యం తీసుకున్నాడు. స్వగ్రామం ఐరాలలో కార్డుదారుడి తల్లి నివాసం ఉంటోంది. కార్డును ఐరాల మండలానికి మార్చి ఇమ్మని ఐరాలలో పనిచేసే ఓ చిరుద్యోగినికి ఇచ్చారు. ఆమె సవరణ కింద ఈ కార్డు నంబరుతో తన కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంది.

● చిత్తూరు నగర పరిధిలో ఉండే కె.ధనలక్ష్మీ జన్మభూమి కార్యక్రమంలో జేఏపీ10540850005 నంబరుతో రేషన్‌కార్డు మంజూరైంది. రెండు నెలలకే కార్డులోని లబ్ధిదారుల వివరాలు మారిపోయాయి. ఇదే నంబరుతో పి.ఎస్.హేమలత పేరుపైనా రేషన్‌కార్డు తయారైంది. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఉండే ఓ దళారి కార్డుదారుల వద్ద డబ్బులు తీసుకొని వారు గతంలో ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా వారికి రేషన్‌కార్డును తయారు చేసి ఇచ్చారు. కానీ ఇందుకోసం ధనలక్ష్మీ కార్డును సవరణ పేరుతో మార్చేశారు.



ఉషా పేరుతో ప్రభుత్వం మంజూరు చేసిన ఈ రేషన్‌కార్డులో ఆమె పేరు మినహా మిగిలిన కుటుంబసభ్యుల వివరాలను మార్చేశారు

(మొదటి పేజీ తరువాయి) చేయడంతో మరికొన్ని అక్రమాలు వెలుగుచూశాయి. బోగస్ కార్డుల కారణంగా నిజమైన లబ్ధిదారులు తమకు బియ్యం రావడం లేదంటూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

విచారణ చేయిస్తాం

రేషన్‌కార్డుల్లో సవరణల పేరుతో జరుగుతున్న అక్రమాలను 'ఈనాడు-ఈటీవీ' జిల్లా సంయుక్త పాలనాధికారి పీఎస్ గిరీషా దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. కార్డుల్లో కేవలం కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం, ఇప్పటికే నమోదైన పేర్లలో పొరపాట్లు ఉంటే సరిదిద్దడానికి అనుమతులు ఉన్నాయన్నారు. కార్డుల్లో పేర్లను, ఆధార్ నంబర్లను మార్చేయడంపై విచారణ చేయిస్తామని చెప్పారు. మీసేవ కేంద్రాల్లో ఏం జరిగిందో విచారించి.. అక్రమార్కులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. సవరణలకు వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తరవాతే ఆమోదించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేశారు.

నిలువు దోపిడీ నిఘాతో కట్టడి

ఈనాడు-తిరుపతి : కల్యాణకట్టలో అక్రమాలపై విజిలెన్స్ అధికారులు నిఘా పెంచారు. కల్యాణకట్టలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తితిదే ఈవో ప్రతినెలా మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ ఈవోకు అత్యధిక ఫిర్యాదులు వస్తున్నాయి. నాటి ఈవో డి.సాంబశివరావు దగ్గర నుంచి ప్రస్తుత ఈవో అనిల్ కుమార్ సింఘాల్ చేపడుతున్న ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఇదే సమస్యను భక్తులు ప్రస్తావిస్తున్నారు. దీంతో ఈ విషయమై చర్యలు తీసుకోవాలని తితిదే అధికారులు నిర్ణయించారు. విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి.. కల్యాణకట్ట వద్ద ఉన్న సీసీ కెమెరాలను సద్వినియోగం చేసుకున్నారు. స్వయంగా అక్కడి సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే సుమారు 500 వరకు సంఘటనలను విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఇందులో వంద మంది వరకు క్షురకులు భక్తుల నుంచి ముడుపు వసూలు చేసినట్లు సమాచారం. సీసీ కెమెరాల ద్వారా సేకరించిన సమాచారాన్ని విజిలెన్స్ అధికారులు తమ వద్ద అందుబాటులో ఉంచుకున్నారు. ఒక్కో భక్తుడి నుంచి రూ.10 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమ వసూళ్లపై ఇప్పటికే తితిదే ఈవోకు నివేదికను అందించారు. నివేదికను పరిశీలించిన ఆయన పరకామణి డిప్యూటీ ఈవోకు పూర్తిస్థాయి విచారణ బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరిపై విచారణ ప్రారంభమైనట్లు సమాచారం. ఒక్కొక్కరిని పిలిచి విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ తమ తప్పులను ఒప్పుకోనట్లయితే సీసీ కెమెరాల ద్వారా సేకరించి ఫుటేజీలను వారి ఎదుట ఉంచుతున్నారు. తద్వారా వారు అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు చూపిస్తున్నారు. ముడుపులకు సంబంధించి ఎవరెవరికి ఎంత ఇస్తున్నారనే అంశంపైనా అధికారులు ఆరా తీస్తున్నారు. దీంతో ఒక్క క్షురకులు మాత్రమే కాకుండా ఇందులో అక్రమాలకు పాల్పడుతున్న ప్రతి ఒక్కరిపైనా చర్య తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఒక్కసారి డిప్యూటీ ఈవో నివేదిక వచ్చిన తర్వాత అక్రమాలకు పాల్పడుతున్న వారిని విధుల నుంచి తొలగించే అంశంపైనా నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

నిల్వ కేంద్రాల్లో అవినీతికి చెక్..

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలోని 10.86 లక్షల రేషన్‌కార్డుదారులకు ప్రతి నెలా నిత్యావసర వస్తువులు పంపిణీ జరుగుతోంది. కార్డుదారులకు అందజేసే చక్కెర, కిరోసిన్ ఆగిపోయింది. ప్రస్తుతం కార్డుదారులకు బియ్యమే పంపిణీ చేస్తున్నారు. జిల్లాలోని 2856 చౌక ధరల దుకాణాలకు 28 మండల నిల్వ కేంద్రాల ద్వారా బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు సరఫరా అవుతున్నాయి. మండల నిల్వ కేంద్రాల నుంచి చౌక ధరల దుకాణాలకు సరకుల సరఫరా పౌరసరఫరాల సంస్థ అధికారుల పర్యవేక్షణలో జరుగుతుంది. ప్రతి నెల చౌక ధరల దుకాణాలు, వసతి గృహాలు, మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాలకు సుమారు 17 వేల టన్నుల బియ్యం నిల్వ కేంద్రాల నుంచి సరఫరా అవుతోంది. బియ్యం సరఫరాలో నిల్వ కేంద్రాల అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గత కొన్నేళ్లుగా వెల్లువెత్తుతున్నాయి. గోనె సంచుల నుంచి బియ్యాన్ని లాగేస్తుండటంతో బస్తాకు 2-5 కిలోల వరకు తూకంలో వ్యత్యాసం రావడంతో కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయలేకపోతున్నట్లు డీలర్లు వాపోతున్నారు. అక్రమాలను అరికట్టాలని పలుమార్లు డీలర్లు ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కార్డుదారులకు పంపిణీ చేస్తున్న తరహాలోనే చౌక దుకాణాలకు బియ్యం సరఫరా చేయాలని సంకల్పించారు.



చిత్తూరు మండల నిల్వ కేంద్రంలో బియ్యం బాస్తాలు

అమలు ఇలా...

దుకాణాల వారీగా కార్డులు, బియ్యం కేటాయింపు ప్రతి నెల పౌరసరఫరాల శాఖ అంతర్జాలంలో నమోదవుతుంది. నిల్వ కేంద్రంలో ఈ-పోస్ యంత్రంలో డీలరుకు వేలిముద్ర ఆధారంగా సరకుల సరఫరా జరుగుతుంది. డీలరుకు కేటాయించిన బియ్యం, తూకం సమానంగా ఉంటేనే సరఫరాకు వీలవుతుంది. వేయింగ్ బిల్లు అంతర్జాలంలో జనరేట్ కావడంతో పాటు బిల్లు ప్రింట్ అవుతుంది. వ్యత్యాసం ఉంటే అంతర్జాలం పనిచేయక.. సరఫరా ఆగిపోతుంది. డీలరు వేలిముద్ర ఆధారంగా బియ్యం సరఫరా చేయాల్సిందే. మొదటి విడతగా ఈ నెల నుంచి చిత్తూరు, కుప్పం నిల్వ కేంద్రాల్లో ఈ-పోస్ విధానంలో సరకుల సరఫరాను ప్రారంభించనున్నామని జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జయరాములు తెలిపారు. సెప్టెంబరు నుంచి జిల్లా వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.

నేడు చిత్తూరులో శిక్షణ

నిల్వ కేంద్రాల్లో ఈ-పోస్ అమలుపై చిత్తూరు, మదనపల్లె, తిరుపతి డివిజన్ కేంద్రాల్లోని నిల్వ కేంద్రాల్లో డివిజన్ పరిధిలోని డీటీలకు ప్రత్యేక సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు మేనేజరు జయరాములు తెలిపారు. తొలుత చిత్తూరు డివిజన్‌కు సంబంధించి స్థానిక మంగసముద్రం వద్ద ఉన్న నిల్వ కేంద్రంలో గురువారం శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డీటీలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సైన్స్ మ్యూజియంకు 70.11 ఎకరాలు

(మొదటి పేజీ తరువాయి) కేటాయించాల్సిఉంది. తిరుపతిలోని సర్వే నంబరు 589లో 19.15 ఎకరాలు, సర్వేనంబరు 588/ఎలో 50.96 ఎకరాల భూమిని కేటాయించడానికి అనుమతించాలంటూ తితిదే గతంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పరిశీలించిన ప్రభుత్వం భూమిని మ్యూజియంకు కేటాయించడానికి తితిదేకు అనుమతిస్తూ బుధవారం జీవో విడుదల చేసింది. భూమి కేటాయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తితిదే ఈవోను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి డా.మన్మోహన్‌సింగ్ ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

భారతీయ విమానపత్తన్ ప్రాధికరణ
ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
ఇ-టెండరు ప్రకటన
రూ. 22,92,944/- అంచనా వ్యయంతో తిరుపతి ఎయిర్ పోర్ట్ - ఫేజ్ I వద్ద విద్యుత్తు పొడవు చేసే పనులను అమలుపరచే పని నిమిత్తం CPWD/ MES/ P&T/ రాష్ట్ర PWD/ PSUలు/ సెంట్రల్ ఏజెన్సీల తగిన తరగతి ఎన్‌లిస్ట్ కాంట్రాక్టర్ల నుండి ఆన్‌లైన్, AAI తరఫున AGM (E-E)-I, AAI, తిరుపతి ఎయిర్‌పోర్ట్ ఇ-టెండర్లు కోరబడుతున్నవి. కాల పరిమితి: 2 నెలలు. టెండరు డాక్యుమెంట్ ఆన్‌లైన్ మరియు ఇ-బిడ్స్ (ఎన్వలప్-I, II & III) దాఖలు చివరి తేది మరియు సమయము: 28-8-2017, 1800 గం. వరకు. వివరమైన సమాచారం కొరకు www.aai.aero లేదా www.etenders.gov.in ను చూడండి.
ఈ విషయమై ఏదేని తదుపరి వివరాలు/సవరణ ఉన్నచో, అది పైన తెలిపిన వెబ్‌సైట్ నందు మాత్రమే ఉంచబడుతుంది.

శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దేవస్థానము
శ్రీకాళహస్తి :: చిత్తూరు జిల్లా
ఆర్.సి.నెం.G1/07/2017. తేది: 16-8-2017.
ఇ-ప్రొక్యూర్‌మెంటు కమ్ సీల్డు టెండరు ప్రకటన
శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దేవస్థానము, శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా పడితరం స్టోర్స్‌కు అవసరమైన వస్తువులు సరఫరా చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంటు కమ్ సీల్డు టెండర్లు ద్వారా పని అప్పగించిన నాటినుండి ఒక సంవత్సర కాలమునకు టెండర్లు పిలువబడుచున్నవి. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభపు తేది 20-8-2017 ఉదయం 11.00 గంటల నుండి, బిడ్ డాక్యుమెంటు ముగింపు తేది మరియు సమయము 29-8-2017 మధ్యాహ్నం 2.00 గంటల వరకు మాత్రమే.
వివరములకై www.apeprocurement.gov.in Website నుండి చూడగలరు. మరియు Cell No.94405 84823/ 77024 05303లను సంప్రదించవచ్చును.
సం॥ డి.భ్రమరాంబ, కార్యనిర్వహణాధికారిణి

కొత్త ఆవిష్కరణతో స్టార్టప్ ఏర్పాటు

❍ యువత ప్రోత్సాహానికి ఏపీ చక్కటి వేదిక ❍ ఏపీఐఎస్ ఎక్స్ఎల్ఆర్8 సీఈవో గ్లెన్‌రాబిన్‌సన్

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: ఒక సరికొత్త ఆలోచనతో ఒక ఆవిష్కరణకు రూపం ఇవ్వవచ్చని.. అదే ఆవిష్కరణతో స్టార్టప్ కంపెనీలను ఏర్పాటు చేయవచ్చని ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ ఎక్స్ఎల్ఆర్8 సీఈవో గ్లెన్ రాబిన్‌సన్ అన్నారు. తిరుపతి సమీపంలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ ఎక్స్ఎల్ఆర్8, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ప్రతినిధులు ఇంజినీరింగ్ ఫైనలియర్ విద్యార్థులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన తరవాత దేశాల మధ్య దూరం తగ్గిపోయిందన్నారు. మనుషుల ఆలోచనలు, సంప్రదాయాలు, సంస్కృతిని తెలుసుకోవడానికి ఒక వేదిక ఏర్పాటైందన్నారు. ఇంజినీరింగ్ పూర్తిచేసే విద్యార్థులు తమ ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి నూతన ఆవిష్కరణలకు తెరతీయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక సహకారం అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. చదువు పూర్తయినవారు.. ఉద్యోగాల కోసం తిరిగేవారిగా కాక.. ఉపాధి అవకాశాలను సృష్టించేవారిగా తమను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ఎల్ఆర్8 కేంద్రంగా సహకారం అందిస్తుందన్నారు. విదేశాల నుంచే నిపుణులు ఆయా ఆలోచనలకు చక్కటి రూపాన్ని ఇచ్చి వాటిని అమలుచేయడమే కాక.. మార్కెటింగ్ కల్పించేందుకు అవసరమైన శిక్షణ ఇస్తారన్నారు. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ నుంచి వచ్చిన చాజ, ఎలీష.. ఏపీలో విద్యావిధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, అలవాట్లను తెలుసుకునేందుకు వచ్చారన్నారు. ఇక్కడ వారు సేకరించే సమాచారంతో వారి దేశంలో మనకు ఉపయోగపడే ఆవిష్కరణలకు రూపాన్ని ఇస్తారని తెలిపారు. ఇక్కడి విద్యార్థులు ఇప్పటినుంచే విశ్వవ్యాప్తంగా ఉన్న మనుషులకు ఉపయోగకరమైన ఆవిష్కరణలు రూపొందించాలని సూచించారు. యువతను అన్నివిధాలా ప్రోత్సహించి, ప్రతి ఇంటినుంచి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేసి, వారి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఇలాంటి అవకాశం ఇప్పటివరకు విదేశాల్లో మాత్రమే ఉండేదని, అక్కడి సంస్కృతిని విద్యావిధానంలో అమలు పరచడం ద్వారా విద్యార్థులు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయవచ్చునని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ ఎక్స్ఎల్ఆర్8కు రూపకల్పన చేశారని తెలిపారు. కార్యక్రమంలో అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాదమునిరెడ్డి, ఎక్స్ఎల్ఆర్8 ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీఐఎస్ ఎక్స్ఎల్ఆర్8 సీఈవో గ్లెన్ రాబిన్‌సన్

జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయము, చిత్తూరు
టెండరు ప్రకటన
రె.క.నెం.1260/2017 బి9(పం) తేది: 16–08–2017
చిత్తూరు జిల్లాలోని గ్రామపంచాయతీల యందు ఇంటి నుండి చెత్త సేకరించుటకు జీరో వేస్ట్ పంచాయతీ ప్రాజెక్టు అమలుపరచుటకుగాను గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలను శుభ్రముగా ఉంచుటకుగాను చెత్తను రవాణా చేయుటకు గ్రామపంచాయతీలకు ఆటోలు అవసరము ఉన్నది. కావున గ్రామపంచాయతీలకు హైడ్రాలిక్ పెట్రోల్ మరియు బ్యాటరీతో నడుచు ఆటోలను ఈ క్రింది తెలిపిన స్పెసిఫికేషన్ మేరకు సరఫరా చేయుటకు అధీకృత డీలర్ల నుండి కొటేషన్లు పిలువబడమైనది.

పెట్రోల్ ఆటో స్పెసిఫికేషన్	బ్యాటరీ ఆటో స్పెసిఫికేషన్
150 CC, 4 Stroke Hydraulic Breaking System Strong Front Suspension Deck Size: 1200x1100x311 mm Tyre Size: 4.00 x 8.6 PR Parking Break, Spare Wheel and Jack, Powerful Head Lights	Size: 3000 x 1100 x 900 MM Material: Iron with Iron Frames Loading Volume: 1.58 m3 Loading Capacity: 300/500/800/1000 Kgs. Motor Type: 60v/45v/30v- 1200w/ 800w/ 500w Battery Type: 45v 120 Ah Controller: 12 tube

ఆసక్తిగల అధీకృత డీలర్లు తేది: 23-08-2017 మధ్యాహ్నం 3.00 గంటలలోగా జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయము, చిత్తూరు (క్రొత్త కలెక్టరేట్) నందు కొటేషన్లు సమర్పించవచ్చును. ఇతర వివరములకు జిల్లా పంచాయతీ అధికారివారి కార్యాలయము నందు బి9 జూనియర్ సహాయకులు (ఫోన్ నెం. 97037 60379) వారిని సంప్రదించవచ్చును.
సం॥ జిల్లా పంచాయతీ అధికారి (పూ.అ.బా), చిత్తూరు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



చిత్తూరులో చికిత్స పొందుతున్న బాధితులు

పల్లెకు జ్వరమొచ్చింది..

వర్షా కాలం, శీతాకాలం, ఎండా కాలం.. ఇలా సీజన్ ఏదైనా వ్యాధులు ప్రబలడం, ప్రజలు జ్వరం బారిన పడడం సాధారణమైపోయింది. సహజంగానే కాలం మారినప్పుడు జలుబు, దగ్గు, వాంతులు, నీళ్ల విరేచనాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగీ, మెదడు వ్యాపు.. లాంటి వ్యాధులు సంభవిస్తుంటాయి. ఇవన్నీ పారిశుద్ధ్య లోపం, నీరు కలుషితం కారణంగానే సంభవిస్తాయనేది యథార్థం. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం.. నీరు కలుషితం కాకుండా చూడమే పరిష్కారం. వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవట్లేదు ఉన్నా.. ఆదిశగా చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా ఏటా వ్యాధులు వ్యాపిస్తూ ప్రజలు మంచం పడతున్నారు.

- ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు
- పారిశుద్ధ్య లోపమే కారణం
- ప్రజల్లో అవగాహనా లోపం
- సత్ఫలితాలివ్వని అధికారుల చర్యలు
- ఈఏడా జ్వర బాధితులు.. 2,22,400 మంది



చిత్తూరు నగరం మిట్టూరులో ఇళ్ల మధ్యనే మురుగునీరు

చిత్తూరు

జిల్లాలో సీజనల్ వ్యాధులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో ఎటు చూసినా అపరిశుభ్రత దర్శనమిస్తోంది. పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం, [illegible] మురుగుకాలువల లక్ష్యం పూర్తికాకపోవడం, తాగునీటి పైపులైన్లు లీకేజీ కావడం, మురుగుకాలువల సౌకర్యం లేకపోవడం, ఉన్నా శుభ్రం చేయక వదిలేయడం. [illegible] కాలువలు లేకపోవడంతో ఇళ్ల మధ్యలో నీరు నిలిచిపోతోంది. ఉన్న కాలువలను శుభ్రం చేయక పూడిపోయాయి. మరికొన్ని చోట్ల పైపులైన్లు లీకేజీ [illegible] బయటికి వెళ్లే మార్గం లేదు. ఊరి నుంచి వచ్చే మురుగంతా ఊరి చివరి నిలిచిపోయి.. చుట్టుపక్కల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

ఈ ప్రాంతాల్లో వ్యాధులు అధికం

మదనపల్లె అర్బన్, సత్యవేడు, కోసువారిపల్లె, ములకలచెరువు, తంబళ్లపల్లె, గుడుపల్లె, రామకుప్పం, పెద్దమండ్యం, తిరుపతి అర్బన్ ప్రాంతాల్లో గత మూడేళ్లుగా అధికంగా జ్వరం కేసులు నమోదవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నమోదవుతున్న మొత్తం కేసుల్లో సగానికి పైగా ఈ ప్రాంతాల్లోనివే. ఆయా ప్రాంతాల్లో అధికారులు ఎన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్న సత్ఫలితాలు రావడం లేదు. సాధారణంగా ప్రతి శుక్రవారం డ్రై డే, శనివారం శానిటేషన్ డేని పాటించాలి. ఆయా రోజుల్లో మురుగు నివారణ, పరిసరాల శుభ్రత, ప్రజలకు అవగాహన వంటి కార్యక్రమాలు కచ్చితంగా పాటించాలి. క్షేత్రస్థాయిలో ఇవి ఎక్కడా జరగడం లేదు. మురుగును తొలగించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి. లేకుంటే మురుగులో లార్వాలు వ్యాప్తి చెందకుండా వైద్య సిబ్బంది యాంటి లార్వా మందులను స్ప్రే చేయాలి. ప్రారంభ దశలో లార్వాలను అంతం చేస్తేనే రోగాలను అరికట్టవచ్చు. ఇలా ఎక్కడా జరగడం లేదు.

ప్రైవేటు దోపిడీ

జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో 23 మంది ల్యాబ్‌టెక్నీషియన్ల కొరత ఉంది. ఖాళీ స్థానాల్లో పక్క ఆసుపత్రిలో పని చేసే టెక్నీషియన్లకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. రోగ నిర్ధారణ పరీక్షలకు ప్రజలు ప్రైవేటు బాట పట్టాల్సి వస్తోంది. సాధారణ జ్వరంతో ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లినా రూ.వేలల్లో ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో కూలీలు చేసుకుని బతికే వారికి ఇది భారంగా మారుతోంది.

ఏటా పెరుగుతున్న కేసులు..

గత రెండేళ్లలో జిల్లాలో సీజనల్ వ్యాధుల పరిస్థితి చూస్తే ఏటా పెరుగుతున్నాయి. మలేరియా జ్వరం 2015 సంవత్సరాల కంటే 2016లో అధిక కేసులు నమోదు కాగా, ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 32 మందికి సోకింది. డెంగీ జ్వరం నాలుగేళ్లలో ఎన్నడూలేని రీతిలో 2015లో 761మందికి సోకింది. ఇద్దరు మరణించారు. గతేడాది 166 మందికి డెంగీ సోకితే ఈసారి ఇప్పటికే 190 మందికి వచ్చింది. గన్యా కేసులు జిల్లాలో తక్కువగా ఉండడం కూడా మంచిదే. 2016లో నాలుగు కేసులు నమోదయ్యాయి. అటు డెంగీ, ఇటు మలేరియా జ్వరాలు కాకుండా సాధారణ జ్వరాలతో బాధపడేవారి సంఖ్య లక్షల్లో ఉంది. ఈ సంఖ్య ఏడాదికేడాది పెరుగుతూ పోతోంది. ఈ ఏడాది ఇప్పటివరకు 2.22లక్షల మంది జిల్లా వాసులు జ్వరాలతో బాధపడుతున్నారు.

జిల్లాలో వ్యాధుల తీరు ఇలా...

సంవత్సరం	మలేరియా	డెంగీ	గన్యా	సాధారణ జ్వరం
2015	74	761 (ఇద్దరి మరణం)	0	5,59,937
2016	141	166	4	5,61,010
2017	(ఇప్పటి వరకు)32	190	0	2,22,400

Downloaded from PaperBoy App https://goo...

చర్యలు తీసుకుంటున్నాం

గత మూడేళ్లుగా అధికంగా జ్వరాలు ప్రబలుతున్న ప్రాంతాను గుర్తించి, అక్కడ వైద్య బృందంతో ప్రత్యేక శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే గ్రామాల్లో లార్వాలను నివారించేందుకు మొదటి దశ స్ప్రేయింగ్ చేశాం. త్వరలో రెండో దశ కూడా పూర్తి చేస్తాం. దోమల్ని నివారించేందుకు వైద్య సిబ్బందితో కలిసి దోమలపై దండయాత్ర కార్యక్రమం చేస్తున్నాం. జ్వరాలు అధికంగా వస్తున్న గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించి, ఇంటింటి సర్వే చేసి రక్తపూతలను సేకరిస్తున్నాం. వీలైనంత వరకు జ్వరాలు రాకుండా తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.

- డా.శ్రీనివాసరావు, జిల్లా మలేరియా అధికారి



చిత్తూరు దుర్గానగర్ కాలనీలో రోడ్డు పక్కనే చెత్తాచెదారం





రైతుబజార్‌లోని బయో చెస్ట్ యంత్రం

కూరగాయలా.. మజాకా..

- వ్యర్థాలను అందిపుచ్చుకుని
- సేంద్రియ ఎరువుల తయారీ
- అందుబాటులోకి ప్రత్యేక ప్లాంట్లు
- తిరు నగరపాలిక వినూత్న ప్రయోగం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే

కూరగాయలే కదా అని అంత తేలిగ్గా తీసిపారేయకండి.. అవీ మనకు నిత్యజీవనంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.. మున్ముందు మరింత కీలకంగా మారనున్నాయి.. వ్యర్థాలతో అర్థాన్ని సృష్టిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి మరో అంకం కలిసొచ్చింది.. కూరగాయల వ్యర్థాలను సైతం సద్వియోగం చేసుకుని సేంద్రియ ఎరువుల తయారీకి శ్రీకారం చుట్టింది.. ఈ వినూత్న విధానాన్ని అందిపుచ్చుకుని నవ్యాంధ్రలోని ఇతర స్థానిక సంస్థల్లోనూ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.. తదనుగుణంగా ఏడుకొండల శ్రీవారి పాదాల చెంత నుంచే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి బయోచెస్ట్ ప్లాంట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తద్వారా వ్యర్థాల సమస్యకు పరిష్కారంతో బాటు ఆదాయ సముపార్జనకు తిరుపతి నగరపాలక సంస్థ రంగం సిద్ధం చేసింది.

మార్కెట్‌లపైనే ప్రధాన దృష్టి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి చెత్త సమస్యకు పరిష్కారం చూపుతూ చెత్త నుంచి ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను అన్వేషిస్తున్నారు నగరపాలక అధికారులు. దీనిలో భాగంగా.. తొలి దశలో కూరగాయల వ్యర్థాలను సద్వినియోగం చేసుకోవాలని తలచారు. ఈ మేరకు ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్, రైతు బజార్‌లో ఉత్పత్తి అవుతున్న కూరగాయల వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువు ఉత్పత్తి చేసే ప్రక్రియను ప్రయోగాత్మకంగా చేపట్టారు. సంప్రదాయ పద్ధతుల్లో చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారు చేయడానికి బదులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఆటోమేటిక్ యంత్రాల ద్వారా వ్యర్థ కూరగాయల నుంచి సేంద్రియ ఎరువు తయారుచేస్తున్నారు. ఈ విధానం విజయవంతమైతే నగరంలోని పలు ప్రాంతాలలో.. వాణిజ్య సంస్థల భాగస్వామ్యంతో ఈ తరహా ప్లాంట్‌లు అందుబాటులోకి రానున్నాయి. కూరగాయల మార్కెట్‌లలో పేరుకు పోతున్న వ్యర్థాలకు పరిష్కారంతోబాటు ఆదాయం పొందే అవకాశం కలిగింది. రైతులకు సైతం వ్యర్థాల విషయంలో కాసింత ఊరట లభించింది. కూరగాయలను ఇస్తున్న మొక్కలకు వాటి వ్యర్థాలే ఇకపై ఎరువుగా అందిరానున్నాయి.



తడి, పొడి కూరగాయల వ్యర్థాలను పరిశీలిస్తున్న కమిషనర్, ఎమ్మెల్యే

రోజుకు 12 టన్నుల చెత్త

తిరు నగరంలోని రాయల్‌చెరువు రోడ్డులోని రైతు బజార్, నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లు తిరుపతి నగరం సహా సమీప గ్రామాల నుంచి ప్రజలకు నిత్యం కూరగాయలు, ఇతర నిత్యావసరాలను అందిస్తున్నాయి. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో నిత్యం ఎనిమిది టన్నులు, రైతు బజార్‌లో నాలుగు టన్నుల మేర కూరగాయల వ్యర్థాలు వెలువడతాయి. ఇవన్నీ ఎక్కడికక్కడే పడవేస్తుండటంతో సమస్యలు ఎదురవుతున్నాయి. ఎప్పటికప్పుడు సిబ్బంది వాటిని తరలిస్తున్నా పూర్తిస్థాయిలో పరిష్కారం మృగ్యమవుతోంది. దీనికితోడు వాటినుంచి తీవ్ర దుర్గంధం వెలువడుతుండటం.. ఆవులు తదితర పశుపక్ష్యాదులు అక్కడే తిష్ఠ వేయడంతో సమస్య జటిలమవుతోంది. వర్షాకాలంలో అయితే చెత్త తడిసి పోయి మార్కెట్ అంతా విస్తరించి కనీసం నడవలేని పరిస్థితి నెలకొని ఉంటుంది. ఈ నేపథ్యంలో సమస్యను రెండువిధాలా పరిష్కరించాలన్న ఆలోచనకు తెరలేచింది. దీన్ని అధిగమించేందుకు నగరపాలక కమిషనర్ హరికిరణ్ దృష్టిసారించి.. వైజాగ్, విజయవాడలో అమలు చేస్తున్న బయో చెస్ట్ యంత్రాలను తెప్పించి చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారికి చర్యలు చేపట్టారు.

ఆటోమేటిక్ విధానంతో..

పూర్తిగా ఆటోమేటిక్ విధానంలో పనిచేసే ఈ యంత్రాలను కూరగాయల విక్రయాలు ఎక్కువగా ఉన్న ఇందిరా ప్రియదర్శిని మార్కెట్, రైతు బజారులో ఏర్పాటు చేశారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన బయో చెస్ట్ యంత్రం విలువ రూ.8లక్షలు. ఇక్కడ రూ.16 లక్షలు వెచ్చించి రెండు యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఒక్కో యంత్రం రోజుకు 500కిలోల కూరగాయల వ్యర్థాలను వినియోగించే సామర్థ్యం కలిగిఉంది. ఇందులో 450 కిలోల తడి చెత్త, 50కిలోల పొడి చెత్త ఉండేలా చూడాలి. రోజూవారి సామర్థ్యం ఉన్న వ్యర్థాలను వేయగానే యంత్రం తలుపులు మూసుకుపోతాయి. లోపల ఉన్న ప్రత్యేక విభాగం వాటిని బాగా కత్తిరించి మిశ్రమంగా తయారుచేస్తుంది. అదేసమయంలో అందులో బ్యాక్టీరియా ద్రావణాన్ని సైతం కలుపుతారు. వ్యర్థాలు 20రోజుల పాటు యంత్రంలోనే ఉండి వివిధ రకాల అంతర్గత ప్రక్రియలు జరిగి 21వ రోజు సేంద్రియ ఎరువు బయటకు వస్తుంది. రోజూ 500కిలోల చొప్పున యంత్రంలో వేస్తే 20రోజుల్లో 10టన్నుల వ్యర్థాలు అవసరం అవుతాయి. వీటినుంచి 30శాతం ఎరువుగా మారి బయటకు వస్తుంది. 21రోజులకు మూడు మెట్రిక్ టన్నుల సేంద్రియ ఎరువును పొందవచ్చు. నిత్యం వ్యర్థాలు వేయగానే యంత్రం పని ప్రారంభిస్తుంది. ప్రతి గంటకు ఒకసారి ఆటోమేటిక్‌గా పనిచేసి దానంతట అదే ఆగిపోతుంది. యంత్రం నుంచి తడి రూపంలో వచ్చిన సేంద్రియ ఎరువును ఆరబెట్టి నాలుగు రోజులు తరవాత పొడిరూపంలోకి మార్చి సంచులలో నిల్వ చేసుకుని విక్రయిస్తారు.

ఆహార వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువు

తొలి దశలో కూరగాయల వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువు తయారి ప్రక్రియ ప్రారంభించాం. వచ్చే ఫలితాలను ఆధారంగా చేసుకుని మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తాం. తద్వారా స్వచ్ఛతకు పెద్ద పీట వేస్తాం. వీటితోబాటు ప్రైవేటు సంస్థలు, హోటళ్ల నుంచి వెలువడే వ్యర్థాలను ఎక్కడికక్కడే సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చు. కూరగాయల వ్యర్థాలతో పాటు అహారపు వ్యర్థాలను సైతం ఇదే విధానంలో యంత్రాల ద్వారా ఎరువుగా మార్చే యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. రెండు మూడు హోటళ్లు కలిసి ఇలాంటి యంత్రాలను అమర్చుకోగలిగితే ఆహారపు వ్యర్థాలను సైతం సులభంగా ఎరువుగా మార్చుకోవచ్చు.

-సీహెచ్ హరికిరణ్,
నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి.

లాభాపేక్ష లేకుండా స్వచ్ఛఎరువు

బయో చెస్ట్ యంత్రం ద్వారా ఉత్పత్తి అయిన ఎరువుకు ప్రథమంగా నగరపాలక సంస్థ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించారు. ఉద్యానాలు, ఇతర మొక్కలకు వినియోగించి పచ్చదనం పెంపొందిం చేందుకు ఈ విధానం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపకరిస్తుంది. ఇంకా సదరు ఎరువును ఎంత ధరకు విక్రయించాలనే విషయమై తుది నిర్ణయం తీసుకోలేదు. లాభాపేక్ష లేకుండా నిర్వహణ ఖర్చులు రాబట్టుకునేందుకు అనుగుణంగా ధర నిర్ణయించాలని ఇప్పటికే కమిషనర్.. అధికారులను ఆదేశించారు. యంత్ర నిర్వహణ, కూలీ ఖర్చులు తదితరాలను పరిగణనలోకి తీసుకుని ధర ఖరారు చేయాలని భావిస్తున్నారు. ఆయా యంత్రాలను మరిన్నిచోట్ల నగరంలో వ్యర్థాలు ఎక్కువగా వెలువడే ప్రాంతాల్లో ఏర్పాటుచేయాలని సన్నాహాలు చేస్తున్నారు. మొత్తంమీద ఇటు పరిశుభ్రత.. అటు ఎరువు.. వెరసి కూరగాయలు సైతం నగరపాలకకు 'అర్థాన్ని' సమకూర్చుతూ పురోభివృద్ధిలో మేముసైతం అంటుండటం విశేషం.





తిరుపతిలో డంప్ చేస్తున్న కూరగాయల వ్యర్థాలు

బొమ్మను చేసి... ప్రాణం పోసి

అబ్బురపరుస్తున్న ఆలయాల రథాలు

కొయ్యబొమ్మల తయారీలో మహేష్ దిట్ట

ఆలయాల్లో ప్రధాన ద్వారాలు, స్వామి, అమ్మవార్ల ఊరేగింపు రథాలు, వాటిపై దేవతామూర్తుల బొమ్మలు తయారుచేయడంలో ఆయనది అందెవేసిన చెయ్యి.. ఆలయాల సౌందర్యాలను ఇనుమడింపజేసేలా అద్భుత కళాఖండాలను నెలకొల్పుతున్నారు.. సహజత్వం ఉట్టిపడేలా.. భక్తులు మెచ్చేలా.. కొయ్యబొమ్మలు రూపొందించడం ఈ యువకుడి సొంతం. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రధాన ఆలయాలకు కళా సంపదను అందిస్తూ ఉత్తమ కొయ్యబొమ్మల కళాకారుడిగా అందరి మన్ననలు పొందుతున్నారు. అతనే ఏర్పేడు మండలం ఇసుకతాగేలికి చెందిన మేటిపాలెం మహేష్.

న్యూస్‌టుడే, ఏర్పేడు.

చూడచక్కని సౌందర్యంతో దేవతామూర్తులతో కూడిన రథాలు, ధ్వజస్తంభాలు, ప్రధాన ద్వారాలను ఆలయాల్లో తయారు చేయడమే ఈ యువకుడి వృత్తి. మారుమూల ప్రాంతంలో అతను నివసిస్తున్నప్పటికీ నైపుణ్యంతో రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు కళాఖండాలను అందిస్తున్నారు. 15 ఏళ్లుగా సర్వాంగ సుందరంగా కొయ్యబొమ్మలను తయారుచేస్తున్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి తదితర ప్రముఖ ఆలయాల్లో తనదైన ముద్రవేశారు.

15 చెక్క రథాలు తయారీ

ఆలయాలకు అవసరమైన కొయ్యబొమ్మలను తయారుచేస్తూ తనదైన రీతిలో నైపుణ్యాన్ని చాటిచెబుతున్నారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ పుష్కరిణిలో తెప్ప... కలిగిరిలో వెలసిన శ్రీ ఎల్లమ్మదేవి, నాగలాపురంలో వెలసిన శ్రీ వేదనారాయణస్వామి తదితర ఆలయాలకు 15 చెక్క రథాలను తయారుచేసి అందించారు. అదే రీతిలో ఇప్పటివరకు 175 ధ్వజస్తంభాలు, ఆలయ ప్రధాన ద్వారాలను ఏర్పాటు చేసి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

నైపుణ్యం మెరుగుకు నిత్య విద్యార్థి

అతని కుటుంబ సభ్యులు దశాబ్దాలు తరబడి కొయ్యబొమ్మలు తయారీ విధానమే జీవన వృత్తిగా కొనసాగిస్తున్నారు. అతని తండ్రి రాజాచారి గొప్ప కొయ్యబొమ్మల కళాకారుడు. కొడుకునూ మంచి కళాకారుడిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 1994లో తిరుపతి శిల్ప కళాశాలలోని కొయ్యబొమ్మల తయారీ శిక్షణ కేంద్రంలో మహేష్‌ను చేర్పించారు. అప్పటి నుంచి అతను నిత్య విద్యార్థిగా రోజురోజుకు నైపుణ్యం మెరుగు పరచుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాను ఉత్తమ కళాకారుడిగా గుర్తింపు పొందడంతో పాటు ప్రస్తుతం 15 మంది యువకులకు జీవనోపాధి కల్పించారు.

అంతా దైవనిర్ణయమే

మా కుటుంబానికి భక్తిభావం అధికంగా ఉండటంతో చిన్ననాటి నుంచి దేవతామూర్తులైన బొమ్మలను తయారుచేయడం అలవాటుగా మారింది. ఆలయాలకు అవసరమైన రథాలు, ధ్వజస్తంభాలు, ప్రధాన ద్వారాలు, వాహనాలను తయారుచేయాలని భావించాం. వృత్తిలో అడుగుపెట్టినప్పటి నుంచి దైవనిర్ణయం మేరకే అద్భుత కళాఖండాలను తీర్చిదిద్దగలుగుతున్నాం.


- మేటిపాలెం మహేష్, కొయ్యబొమ్మల కళాకారుడు



తుమ్మలగుంట వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం




తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పుష్కరిణిలో తయారుచేసిన తెప్ప



కలిగిరిలోని శ్రీ ఎల్లమ్మదేవి ఆలయానికి తయారు చేసిన రథం

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రత్యామ్నాయ సాగుకు భరోసా



➩ ఉచితంగా ఉలవలు, జొన్న, అలసంద, కొర్ర విత్తనాలు

➩ నేటినుంచి బయోమెట్రిక్ విధానంలో పంపిణీ

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : కరవు రైతాంగానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించింది. వేరుసెనగ పంట సాగుకు నోచుకోని భూముల్లో ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించి.. తద్వారా తక్కువ వర్షపాతం, స్వల్ప పెట్టుబడులతో అన్నదాతలకు ఆదాయాన్ని సమకూర్చేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగు రైతులకు ఉచితంగా ఉలవలు, జొన్న(పశుగ్రాసం రకం), కొర్ర, అలసంద విత్తనాలు పంపిణీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా వ్యవసాయ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. బయోమెట్రిక్ (వేలి ముద్ర ఆధారిత)ఆధారంగా విత్తనాలు అందచేయాలని పేర్కొన్నారు.

☛ జిల్లాలో గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనుకూలంగా మారింది. సకాలంలో వర్షం కురవకపోవడంతో వేరుసెనగ సాధారణ సాగు 1,29,743 హెక్టార్లకు గాను 1,04,222 హెక్టార్లు సాగైంది. ఇతర పంటలు సాగు అంతంత మాత్రమే. వర్షాభావం కారణంగా సుమారు 37 వేల హెక్టార్లు సాగుకు నోచుకోలేదు. ఈ విస్తీర్ణంలో ప్రత్యామ్నాయ పంటలు కంది, ఉద్దులు, పెసలు, జొన్న, అనప, అలసంద, ఉలవలు, సజ్జ, కొర్ర సాగుకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసి 10,387 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ఆమోదముద్ర వేసింది.

పంపిణీకి విత్తనాలు సిద్ధం

మండల వ్యవసాయ కార్యాలయాల్లో ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం ఉలవలు 2 వేల క్వింటాళ్లు, కంది 383 క్వింటాళ్లు, అనప 630 క్వింటాళ్లు, జొన్న 360 క్వింటాళ్లు, అలసంద 629 క్వింటాళ్లు నిల్వ ఉన్నాయి. ఉలవలు, అలసంద, జొన్న, కొర్ర విత్తనాలు మాత్రమే బయోమెట్రిక్ విధానంలో రైతులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ ఏడాది ఎంత మోతాదులో రాయితీ వేరుసెనగ విత్తనాలు తీసుకున్నారు, సాగు విస్తీర్ణం ఎంత.? ఎంత విస్తీర్ణం సాగుకు నోచుకోలేదు తదితర అంశాలను అంతర్జాలంలో క్షుణ్ణంగా పరిశీలించి విత్తనాలను అందచేయనున్నారు. కంది, అనప, ఉద్దులు, పెసలు, సజ్జ విత్తనాల పంపిణీలో ఎంత రాయితీ అనేది ఖరారు కాలేదు. ఉచితం లేదా 90 శాతం రాయితీపై పంపిణీ చేయాలన్న విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

నేటి నుంచి పంపిణీ

ప్రత్యామ్నాయ పంటల సాగుకు సంబంధించి ఉలవలు, అలసంద, జొన్న, కొర్ర విత్తనాలు గురువారం నుంచి రైతులకు పంపిణీ చేయనున్నాం. మండల వ్యవసాయ కార్యాలయాల్లో విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. బయోమెట్రిక్ పద్ధతిలో అందచేయాలని ఇప్పటికే మండల వ్యవసాయాధికారులకు ఆదేశాలు జారీ చేశాం. విత్తన పంపిణీలో నిబంధనలు తప్పనిసరి. అతిక్రమిస్తే చర్యలు తప్పవు. ప్రత్యామ్నాయ విత్తనాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి. కొరత లేదు. అవసరమైనంత విత్తనాలు సరఫరా చేస్తాం.

- విజయకుమార్, జేడీ, వ్యవసాయశాఖ

సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి విజయగౌరీ

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే : జిల్లాలో సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టి.. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి విజయగౌరీ అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జ్వరం, జలుబు, దగ్గు, విరోచనాలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని, అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని.. ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలను అందించాలని తెలిపారు. జ్వరంతో వచ్చే వారందరిని క్షుణ్ణంగా పరిశీలించి.. రక్త పరీక్షలు చేయాలన్నారు. రక్తపరీక్షల ద్వారా సాధారణ జ్వరమా లేక డెంగీ, మలేరియా, చికన్‌గన్యా వంటి జ్వరాలని పరీక్షించాలని చెప్పారు. పరీక్షల ఆధారంగా రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అందరూ నీటిని వేడిచేసి, చల్లార్చిన అనంతరమే తాగేలా చైతన్యం తేవాలన్నారు. ప్రసూతి సేవలపై దృష్టి పెట్టాలన్నారు. గర్భిణులకు అందించే సేవలన్నింటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమం జరుగుతోందని.. వాటిని వంద శాతం పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. హై-రిస్కు ప్రాంతాల్లో కూడా ఎం.ఆర్ టీకాలను అందించాలని సూచించారు. అనంతరం అధికారులకు సీజనల్ వ్యాధులపై పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు కార్మికుల బహిరంగ సభ

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని విద్యుత్తు ఒప్పంద ఉద్యోగులను తెలంగాణ తరహాలో సంస్థలో విలీనం చేయాలనే డిమాండ్‌తో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అందరి నివాసాల్లో వెలుగులు నింపుతూ తమ కుటుంబాల్లో మాత్రం చీకట్లు అలముకుని ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ డిమాండ్‌లను పరిష్కరించనందుకు నిరసనగా ఈ నెల 18న ఉదయం 10గంటలకు తమ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా మైదానంలో ఏపీఎస్‌పీడీసీఎల్ పరిధిలోని ఎనిమిది జిల్లాల విద్యుత్తు కార్మికులతో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు సీఎండీకు వినతిపత్రాన్ని అందజేయనున్నామని చెప్పారు. ఎనిమిది జిల్లాలోని ఒప్పంద కార్మికులు అందరూ పెద్దఎత్తున హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘ జేఏసీ నాయకులు రమేష్, రాజు, రెడ్డెప్ప, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో 'గాయత్రి' సినిమా సందడి

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్‌బాబు కథానాయకుడిగా నటిస్తూ, స్వంత నిర్మాణసంస్థ శ్రీలక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న సినిమా 'గాయత్రి'. చంద్రగిరి మండల పరిసరగ్రామాలు, శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల సముదాయంలో ఈనెల 5న శనివారం నుంచి నిరవధికంగా చిత్రనిర్మాణం కొనసాగుతోంది. గతనెల మూడో శుక్రవారం హైదరాబాదులో గాయత్రి సినిమా నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టిన విషయం విదితమే. తదుపరి షెడ్యూల్‌లో భాగంగా తొలుత మండల కేంద్రమైన చంద్రగిరి రెవెన్యూ కార్యాలయ ఆవరణలో హాస్యనటులు ఆలీ, గీతాసింగ్, అనసూయల మధ్యన హాస్య సన్నివేశాలను చిత్రీకరించారు. చంద్రగిరిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల సమావేశ మందిరంలో దర్శకుడు మదన్ చిత్రంలోని కొన్ని కీలక సన్నివేశాలను హీరో మోహన్‌బాబుపై చిత్రీకరించారు. సినీ దర్శకుడు మదన్ మాట్లాడుతూ ఈనెల 24 వరకు చంద్రగిరి, తిరుపతి పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ కొనసాగుందన్నారు. ఈచిత్రానికి ఛాయాగ్రహణం సర్వేష్‌మురారి, సంగీతం తమన్, కళ చిన్నా, కూర్పు శేఖర్ వ్యవహరిస్తున్నాయని వివరించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో హీరో మంచు మోహన్‌బాబు నటిస్తూ నిర్మిస్తున్న 'గాయత్రి' సినిమా షూటింగ్ జరుతోందన్న సమాచారంలో పట్టణంలోని ప్రజలు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. చిత్రికరణ దృశ్యాలను చరవాణిలో బంధించడానికి ప్రయత్నించిన యువతను చిత్రబృందం నిలువరించారు. చిత్రీకరణ గోప్యంగా ఉంచాలనే ఉద్దేశంతో ఫొటోలు తీయనీయకుండా యూనిట్ సభ్యులతో పాటు ప్రైవేట్ భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. హీరో మోహన్‌బాబు చిత్రీకరణ ముగించుకున్న తర్వాత కారులో వెళ్తూ చిరునవ్వుతో అభిమానులకు అభివాదం చేశారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు**: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: జగన్మోహిని** (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి'**: ఘుమ ఘుమలు **'చెనా బీట్‌రూట్ మసాలా'**, మీచేతి వంట **'పాలక్‌పకోడీ కర్రీ'**, **'బీరకాయ బొబ్బర్ల కర్రీ'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాబేజ్ శాండ్‌విచ్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2**(రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా**: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్** (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: **జబర్దస్త్ జల్సాటైం**...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 ఆనందోబ్రహ్మ రిపీట్

01:15 డీజే రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 మైకేల్ మదన్ కామరాజు

09:45 ది బ్రేకప్ కన్సల్టంట్

10:00 ఆనందోబ్రహ్మ

10:15 డీజే

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ. 2:30, రా. 9:30).

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – మంగుళూర్ బన్స్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ** – పాలక్ రాజ్మా కర్రీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రి గోల్డ్ "బాబాయ్ హోటల్"** - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్)** - గోవన్ కోకోనట్ కేక్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – పాలకాయలు, **మ.12.30, రా.8.45: "కొ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఆచారి రోస్టెడ్ చికెన్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్)** – ఆహాతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, **మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - శెనగల బిళ్ళల కర్రీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – తెరియాకి చికెన్, **మ.2.30: చోటా షెఫ్** – ఎగ్ పకోడి, **సా.5.15: స్నాక్స్** – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **కడుపులో సునామీ...** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మి నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా:ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

వారి మాటే శాసనం

అర్థబలం..అంగబలం లేని పేదకుటుంబాలు వారు.. మనోధైర్యమే ఆయుధంగా స్వశక్తితో పోరాటానికి దిగారు.. శ్రీసిటీ యాజమాన్యం తమను మానసికంగా ఒత్తిడికి గురిచేయడమే కాకుండా, తమ భూములను అక్రమంగా వారి పేరిట నమోదుచేసుకున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తాము ఇదివరకే భూత్యాగం చేసినందున, మరో మారు త్యాగం చేయలేమంటూ సెజ్‌కు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మొన్నటివరకు తమ భూములు తమ పేరిటే నమోదైందని మిన్నకుండిపోయిన నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా తమ భూములను ఆ సంస్థ పేరిట అక్రమంగా నమోదు చేసుకున్నారంటూ శ్రీహరికోట కాలనీవాసులు ఘొల్లుమంటున్నారు. తమకు జరిగిన అన్యాయంపై అధికారులే న్యాయం చేయాలని వారు మొరపెట్టుకుంటున్నారు.

- న్యూస్‌టుడే, శ్రీసిటీ (వరదయ్యపాళెం)



పొలంలో బాధితరైతు రఘుపతి సాగుచేసిన నువ్వుల పంట

వారి త్యాగం సాధారణమైనదేం కాదు. దేశఖ్యాతిని ప్రపంచ నలుమూలలా చాటేలా, దేశానికే గర్వకారణంగా నిలుస్తూ, ఎన్నో ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మకమైన శ్రీహరికోట అంతరిక్షపరిశోధనా కేంద్రం ఏర్పాటు వెనుక ఆ ప్రాంత రైతుల త్యాగం కూడా ఉంది. 1972లో శ్రీహరికోటలో అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఏర్పాటునకు భూసేకరణలో భాగంగా తరతరాలుగా కన్నతల్లిలాంటి గ్రామాన్ని, జీవనాధారమైన సస్యశ్యామల పంట పొలాలను త్యాగం చేసి వలస వచ్చారు. నాడు పరిహారంగా ప్రభుత్వం పునరావాసం కల్పించిన తడకు సమీపంలో (ప్రస్తుతం శ్రీసిటీ ముఖద్వారానికి పక్కనే) వచ్చి స్థిరపడ్డారు. శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రానికి భూత్యాగం చేసిన గుర్తుగానే.. అక్కడ నుంచి వలసవచ్చిన బాధితులు నివాసం ఏర్పరచుకున్న ఆ గ్రామానికే 'శ్రీహరికోటకాలనీ'గా నామకరణం కూడా ఉంది. ఇక్కడకు వలస వచ్చిన సమయంలో ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం అందించిన 2.50 ఎకరాల భూమి నాడు బీడుగా, చెట్లపొదళ్లతో నిండిఉండేది. ఎన్నో ఏళ్లు కష్టపడి బీడు భూములను పంటపొలాలుగా తీర్చిదిద్ది, కుదుటపడేందుకు వారికి ఇరవైఏళ్లు పట్టింది. ఈ సమయంలో వచ్చిన 'సెజ్' వారికి మరో శరాఘాతంగా మారింది. తాము గతంలో శ్రీహరికోట అంతరిక్షపరిశోధన కేంద్రానికి తమ భూములను త్యాగం చేసి, పరిహారంగా తమకు ఇక్కడ భూములు ఇచ్చినందున, ఆ పరిహారంగా ఇచ్చిన భూముల్లో మరోమారు భూసేకరణ చేపట్టడానికి వీలులేదంటూ కాలనీ బాధితులు 2007లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో వారు భూపరిహారం కూడా పొందలేదు. సెజ్ భూసేకరణను 6,500 ఎకరాల్లో 12 గ్రామాల ప్రజలు తొలుత వ్యతిరేకించినా, తదనంతరం అధికార అండదండలు, స్థానిక నేతల అనుకూల వైఖరి వంటి ప్రతికూల పరిస్థితుల్లో అందరూ సెజ్‌కు భూములను వదులుకోక తప్పలేదు. కేవలం ఈ కాలనీలోని 15 కుటుంబాలు సెజ్‌కు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

వివాద భూములపై దస్త్రాల్లో మార్పు

బాధితులు సెజ్ భూసేకరణకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించడమే కాకుండా, పరిహారం కూడా పొందని పరిస్థితుల్లో ఆ వివాదభూములపై దస్త్రాలను సవరించేందుకు వీలు లేదు. 2013లో ఈ భూముల్లో మారిన అనుభవదారుల మేరకు దస్త్రాల్లో పేర్లను సవరించాలని బాధితులు రెవెన్యూ అధికారులకు విన్నవించుకోగా... భూములు న్యాయస్థాన పరిధిలో ఉన్నందున పేర్లను సవరించడానికి వీలులేదంటూ అప్పటి తహసీల్దారు మోహన్ లిఖితపూర్వకంగా రైతులకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో బాధితులు 2014లో తమ భూవివరాలను మీసేవలో దరఖాస్తు చేసుకోగా అవి వారిపేరిటే ఉన్నాయి. ఇటీవల బాధితులు అనుమానంతో మరోమారు మీసేవలో రెవెన్యూ దస్త్రాలను పరిశీలించగా భూములు శ్రీసిటీ పేరిట నమోదు కావడం గమనార్హం. కోర్టు వివాదంలో ఉన్న భూములపై సవరణ చేసే అధికారం లేకపోయినా ఇటీవలే తాజాగా వివాద భూములను ఏ ప్రాతిపదికన రెవెన్యూ అధికారులు శ్రీసిటీ పేరిట నమోదుచేశారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. శ్రీసిటీ తన అధికారబలంతో రెవెన్యూఅధికారులను ప్రలోభపెట్టి, అక్రమంగా దస్త్రాలను సవరించారని బాధితులు ఆరోపిస్తున్నారు. రైతులకు పట్టాలిచ్చిన కొన్ని పంట పొలాలను సైతం శ్రీసిటీ యాజమాన్యం తమ ఇష్టానుసారంతో బండిబాటగా నమోదు చేసి తమ జీవితాలతో ఆటాడుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు.

శ్రీసిటీ ప్రమేయం లేదు

ఈ విషయమై శ్రీసిటీ సమాచార ప్రతినిధి రవీంద్రనాథ్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రెవెన్యూఅధికారులు సవరించిన వివాద భూముల పేర్లు మార్పు వెనుక శ్రీసిటీ ప్రమేయం లేదన్నారు. తహసీల్దారు శ్రీనువాసులు మాట్లాడుతూ తొండూరు రెవెన్యూలోని భూములను ప్రభుత్వం సెజ్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత, ఈ భూములు ఏపీఐఐసీ ద్వారా శ్రీసిటీకి బదలాయించారని అన్నారు. శ్రీసిటీ యాజమాన్యం తమ పరిధిలోని భూములపై దస్త్రాలను సమర్పించడంతో సవరణలు చేశామని తెలిపారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించిన బాధితులు ఆ వివరాలను తమకు అందజేస్తే, వారు పేర్లను పునరుద్ధరిస్తాం. దీనిపై బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

మాకు అన్యాయం చేయొద్దు



"మేము ఇదివరకే శ్రీహరికోటకు భూములిచ్చాం. ప్రస్తుతం న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాం. నా పేరిట ఉన్న పొలాలను అక్రమంగా శ్రీసిటీ పేరిట నమోదు చేశారు. శ్రీసిటీ యాజమాన్యం మమ్మల్ని మానసికంగా లొంగదీసుకోవడానికే ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది. వివాద భూముల్లో రెవెన్యూ అధికారులు ఏ ప్రాతిపదికన శ్రీసిటీ పేరిట నమోదు చేశారో అర్థం కావడం లేదు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం, అధికారులు మాకు అండగా నిలబడలేదు. ధైర్యంగా ఒంటరి పోరాటం చేస్తున్నాం. శ్రీసిటీకి తలొగ్గి అధికారులు మాకు అన్యాయం చేస్తే ఇక ఆత్మహత్యలే శరణ్యం."

- రాజేంద్ర, బాధితుడు

ఇంత దారుణమా



"మా అనుభవంలో ఉన్న పంట పొలాలపై అధికారులు పట్టాదారు పాసుపుస్తకం కూడా అందించారు. ఈ భూములపై న్యాయస్థానంలో వివాదం నడుస్తున్నా.. పేర్లను ఎలా సవరిస్తారు. ఈ భూములను ఏ ప్రాతిపదికన బండిబాటగా నమోదు చేశారో అర్థం కావడం లేదు. ఈ భూములను నేనే అనుభవిస్తున్నా, బండిబాటగా నమోదు చేయడంలో కుట్ర ఉంది. మాకు అధికారులే న్యాయం చేయాలి."

- రఘుపతి, బాధితుడు, తొండూరుసొసైటీ

పకడ్బందీగా గ్రూప్‌-I పరీక్షల నిర్వహణ

- రెండు పరీక్ష కేంద్రాలు.. 831 మంది అభ్యర్థులు
- ఏర్పాట్లపై డీఆర్‌ఓ రజియా బేగం సమీక్ష

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: జిల్లాలో తిరుపతి కేంద్రంగా జరుగనున్న గ్రూప్‌-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్ష నిర్వహణాధికారి, జిల్లా రెవెన్యూ అధికారిణి(డీఆర్వో) రజియా బేగం పేర్కొన్నారు. గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్ష ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నంలోంటిగంట వరకు నిర్వహిస్తారన్నారు. ఉదయం 9.45గంటల తరవాత ఎట్టి పరిస్థితుల్లో పరీక్షకు అనుమతించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. పరీక్ష పూర్తయినా.. మధ్యాహ్నం ఒంటిగంట తరవాతే పరీక్ష కేంద్రం నుంచి బయటకు రావాలన్నారు. అంతకుముందుగా వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులను వెంట తీసుకురావద్దన్నారు. తిరుపతి ఉప పాలనాధి కారి కార్యాలయంలో గ్రూప్‌-1 పరీక్షల ఏర్పాట్లపై ఆమె బుధవారం నిర్వహించిన సమీక్షకు ఏపీపీఎస్సీ అదనపు కార్యదర్శులు సుబ్రమణ్యశర్మ, రామ్‌గోపాల్‌తో పాటు సెక్షన్ ఆఫీసర్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా రజియా బేగం మాట్లాడుతూ తిరుపతిలోని రెండు కేంద్రాలలో 831 మంది అభ్యర్థులు గ్రూప్‌-1 పరీక్ష రాయనున్నారన్నారు. శ్రీపద్మావతి డిగ్రీ కళాశాల కేంద్రంగా 431 మంది, శ్రీపద్మావతి జూనియర్ కళాశాల వేదికగా 400 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు చెప్పారు. గ్రూప్‌-1 ప్రధాన పరీక్షలో ఆరు పేపర్లు ఉంటాయన్నారు. 17వ తేదీ బుధవారం ఇంగ్లీషు, 19, 21, 23, 26, 28 తేదీలలో ఆయా పరీక్షలు జరుగుతాయన్నారు. మాస్‌కాపీయింగ్‌కు తావులేకుండా అభ్యర్థుల పేరుతోనే ఓఎమ్‌ఆర్ షీట్‌లను అందజేయనున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షలు పక్కాగా నిర్వహించాలని కళాశాల ప్రిన్సిపాల్స్ ప్రకాష్‌బాబు, నారాయణమ్మకు సూచించారు. పరీక్ష నిర్వహణలో లైజనింగ్ ఆఫీసర్‌గా ఏర్పేడు తహసీల్దార్ శేషగిరిరావు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లుగా ఉప తహసీల్దార్లు రోశయ్య, ఉషారాణిలకు బాధ్యతలు అప్పగించారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణపై ఎలాంటి సందేహాలు ఉన్నా ఉప పాలనాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ చరవాణిలు.. 94932 24133, 84980 98233లను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.



గ్రూప్‌-I పరీక్షల నిర్వహణపై సమీక్షిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారిణి రజియా బేగం

❖ లైజనింగ్ ఆఫీసర్ బాధ్యతలను తొలుత రూరల్ తహసీల్దార్ రాజగోపాల్ కు అప్పగించారు. ఆయన వివిధ కేసుల వాయిదా నిమిత్తం రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో హాజరుకావాల్సి ఉండగా మినహాయింపు ఇచ్చారు. రాజగోపాల్ స్థానంలో ఏర్పేడు తహసీల్దార్ శేషగిరిరావుకు లైజనింగ్ ఆఫీసర్ బాధ్యతలను కేటాయించారు.

కృష్ణప్రశాంతికి జాతీయస్థాయి అవార్డు


ఏపీ నుంచి ఒకేఒక వైద్యురాలి ఎంపిక

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి రెడ్డిరెడ్డి కాలనీలో ఉన్న హర్షిత హాస్పటల్ అధినేత్రి, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ పెన్నా కృష్ణ ప్రశాంతి జాతీయస్థాయి ఆర్ఎస్ఎస్‌డీఐ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో మధుమేహ వ్యాధిపై పరిశోధనలు నిర్వహించే దిల్లీలోని 'రీసెర్చ్ సోసైటీ ఆఫ్ స్టడీ ఆఫ్ డయాబెటిస్ ఇన్ ఇండియా' సంస్థ దేశవ్యాప్తంగా 16మంది వైద్యులకు ఈ అవార్డును ప్రకటించింది. దీనిలో భాగంగా ఏపీ నుంచి మహిళా వైద్యురాలు డాక్టర్ కృష్ణప్రశాంతి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. మధుమేహ వైద్యంలో సుదీర్ఘ అనుభవంతో బాటు మధుమేహ వ్యాధిగ్రస్తులకు వచ్చే పాదాల సమస్యలపై భర్త డాక్టర్ సిద్దా హరినాథ్‌రెడ్డితో కలిసి 200 మంది రోగులపై పరిశోధనలు నిర్వహించారు. ఆయా పరిశోధన పత్రాలను తమిళనాడులోని వేలూరు క్రిస్టియన్ మెడికల్ కళాశాలలో సమర్పించి జాతీయస్థాయిలో అవార్డు పొందారు.



ప్రజల్లో అవగాహనకు కృషి

డాక్టర్ కృష్ణప్రశాంతి ఒక్క మధుమేహ వైద్యురాలిగానే కాకుండా ఆ వ్యాధిపై ప్రజలను చైతన్య పరిచే అవగాహన కార్యక్రమాలను గత 17ఏళ్లుగా నిర్వహిస్తు న్నారు. వ్యాధి నిర్ధారణకు సంబంధించి ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ ఏడాది నవంబర్ మూడోతేదీన ఒరిస్సాలోని భువనేశ్వర్‌లో జరిగే జాతీయ సదస్సులో ప్రఖ్యాత వైద్యనిపుణులు డాక్టర్ విజయ్ విశ్వనాథన్, డాక్టర్ మోసన్(చెన్నై), దిల్లీకి చెందిన సంజయ్ కల్రా, పూణేకు చెందిన డాక్టర్ ఉన్ని కృష్ణన్‌తో కలసి ఈ అవార్డును అందుకోనున్నామని డాక్టర్ కృష్ణప్రశాంతి బుధవారం తెలిపారు.



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9* సెప్టెంబరు
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12* సెప్టెంబరు
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15* సెప్టెంబరు

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు



ఉద్యోగాలు

టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ.16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
  ✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
  ✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిస్ట్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.tspsc.gov.in**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: ***29 ఆగస్టు***

✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8×20 men = 8×32 women
$\Rightarrow$ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
$\therefore$ Length of rectangle
$= 2 \times 32 = 64$ cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
$\therefore$ Required ratio = 64 : 20 = 16 : 5

43. $x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220$
$\Rightarrow 5x + 20 = 220 \Rightarrow x = 40$
Second lowest number of different set
$= 2 \times 40 - 37 = 43$
$\therefore$ Required sum
$= 42 + 43 + 44 + 45 + 46 = 220$

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
$\therefore$ Required total fare
= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. $(840 + 2520)$
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
$\therefore$ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
$\therefore$ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$
= Rs. 21900
$\therefore$ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$
$\Rightarrow (x - 3)(5x - 3) = 0$
$\therefore x = 3$ or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$
$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$
$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, $x > y$

57. I. $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
$\therefore x = y$

59. I. $9x - 4x = 54.55 + 15.45$
$\Rightarrow 5x = 70 \Rightarrow x = 14$
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
$\Rightarrow y + 155 = 169$
$\Rightarrow y = 169 - 155 = 14$
$\therefore x = y$

60. I. $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$
$\Rightarrow (x + 5)(x + 6) = 0$
$\therefore x = -5$ or -6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$
$\Rightarrow (y + 3)(y + 4) = 0$
$\therefore y = -3$ or -4
Clearly, $x < y$

61. The pattern of the number series is :
$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$
$46 \times 2 + 6 = 98$
$98 \times 2 + 6 = 202$
$202 \times 2 + 6 = 404 + 6 = \boxed{410}$

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 = \boxed{77}$

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
$203 + 99 = \boxed{302}$

64. (3) The pattern of the number series is :
$435 - 9 \times 9 = 354$
$354 - 9 \times 8 = 282$
$282 - 9 \times 7 = 219$
$219 - 9 \times 6 = 165$
$165 - 9 \times 5 = \boxed{120}$

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 = \boxed{734}$

Calculations (66 – 70):
$\therefore$ 25% = 75
$\therefore$ 100% $= \frac{75}{25} \times 100 = 300$
$\therefore$ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
$\therefore$ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
$\therefore$ Required answer = 1020

72. $? = \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. $? = \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
$\therefore$ Required answer = 40

75. $? = \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
$\therefore$ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss\%}} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
$\therefore$ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
$\Rightarrow x + 245 = 325$
$\Rightarrow x = 325 - 245 = 80$

79. x + 4x + 5x + 60 = 360"
$\Rightarrow 10x = 300^\circ \Rightarrow x = 30$
$\therefore$ Required difference = 5x – x
$= 4x = 4 \times 30 = 120$"

80. On dividing 1740 by 88,
the remainder = 68
$\therefore$ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కింది పోస్టులను భర్తీ చేయనుంది.

- ఖాళీలు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూక్లియర్) - 1.
- జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డీ) - 1.
- డిప్యూటీ జనరల్ మేనేజర్ (కంపెనీ సెక్రటరీ) - 1.
- పర్చేజ్ మేనేజర్ - 3.
- ఈసీఐఎల్ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది. వీటిని బధిరులకు కేటాయించారు.
- సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ - 1
- అకౌంట్స్ ఆఫీసర్ - 2.
- పర్సనల్ ఆఫీసర్ - 2.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: ***31 ఆగస్టు***
వెబ్‌సైట్: **careers.ecil.co.in**

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

హాయ్! బుజ్జీ!!



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం

– ఎమర్సన్

పదసంపద!


రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!

ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని టక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.





- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చుట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

కథ

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపిరాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.


నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎండ రివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

– గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!

టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

– జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి

భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

– అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

– ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

– ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

ఏది భిన్నం?



జవాబులు: **చిలిపి ప్రశ్న:** కలగన్నప్పుడు! **ఏది భిన్నం:** C **జతపరచండి:** 1.సి 2.డి 3.బి 4.ఎ **ఎవరు నేను:** Problem

తరలివెళ్తున్నారు..

☛ మొదలైన ప్రక్రియ

☛ బందోబస్తు నడుమ తొలగింపు



కాలనీలో అధికారులు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరంలోని పారిశుద్ధ్య పనివారల కాలనీ తరలింపు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కాలనీలో ఉంటున్న 157 ఇళ్లలో 97మంది తాము కాలనీ నుంచి వెళ్లిపోతామని అంగీకరిస్తూ నగరపాలిక అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. దీంతో వారిని బుధవారం కాలనీ నుంచి అవిలాల గృహ సముదాయానికి, స్కావెంజర్స్ కాలనీ ఎదుట ఉన్న తాత్కాలిక షెడ్లలోకి తరలించారు. కొన్ని సంఘాలు రంగంలోకి దిగి మిగిలినవారికి మద్దతు ఇచ్చి నివాసాల తొలగింపును వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. ఆపై పటిష్ఠ బందోబస్తు మధ్య పలు నివాసాలను తొలగించారు. తొలిరోజు 97ఇళ్లలో అయిదింటిని తొలగించగా.. మరో అయిదింటిని పాక్షికంగా తొలగించారు. స్కావెంజర్స్ కాలనీ వాసుల కోసం ప్రత్యామ్నాయ నివాసాలను అధికారులు సిద్ధం చేశారు. కాలనీని అనుకుని ఉన్న పాత డంపింగ్ యార్డు స్థలంలో తాత్కాలికంగా నిర్మించిన 40ఇళ్లలోకి కొందరు, మరికొందరు అవిలాల వద్ద కేటాయించిన 144ఇళ్లకు వెళ్లారు. రెండు మూడు రోజుల్లో మరిన్ని కుటుంబాలు తరలివెళ్లేందుకు సిద్ధం అవుతున్నాయి. కొందరు కాలనీ వాసులు అద్దె ఇళ్లలోకి వెళ్లేందుకు అనుమతి కోరగా రూ.3వేల వరకు నెలసరి అద్దె చెల్లించేందుకు అధికారులు అంగీకరించారు. అవిలాల నుంచి నిత్యం రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులతో పాటు వారి పిల్లలు సైతం ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకుని విధులకు, పాఠశాలలకు హాజరుకావచ్చని అధికారులు ప్రకటించారు.

పోలీసు బందోబస్తు మధ్య తొలగింపు

స్కావెంజర్స్ కాలనీలోకి బుధవారం మధ్యాహ్నం నగరపాలిక అధికారులు చేరుకోగానే కాలనీలో కొందరు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అప్పటికే ఇళ్లు ఖాళీ చేసిన వారి ఇళ్లను పట్టణ ప్రణాళికా విభాగపు అధికారులు తొలగిస్తుండగా అక్కడి చేరుకున్న సంఘాల పెద్దలు ఇళ్లను తొలగించరాదని, అధికారులు కాలనీ వదిలి వెళ్లిపోవాలని నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. అంగీకరించిన వారి ఇళ్లను మాత్రమే తొలగిస్తామని అదనపు కమిషనర్ శ్రీదేవి కాలనీ వాసులకు సర్ది చెప్పినా వారు ఆందోళన కొనసాగించారు. పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు, ప్రత్యేకాధికారులు డాక్టర్ సుబ్బారావు, రమణయ్య కాలనీ వాసులకు నచ్చజెప్పినా వినలేదు. ఖాళీ చేయించడంలో కుట్ర ఉందని, దీనిని పెద్దలకు అప్పగించేందుకు ఆడుతున్న నాటకం అని కొందరు వాదనకు దిగారు. విషయం తెలుసుకున్న కొందరు పెద్దలు కాలనీలోకి వచ్చి తమ అనుమానాలను వ్యక్తం చేశారు. అధికారులు కాలనీవాసులకు జరిగే మంచి గురించి తెలియజెప్పే ప్రయత్నం చేసినా వారు వినిపించుకోకుండా అన్యాయం, అక్రమం, తమకు ఇవే ఇళ్లు చాలంటూ మండిపడ్డారు. కాలనీవాసుల కంటే కాలనీయేతర వ్యక్తులు ఆందోళన చేపట్టారు.



స్వచ్ఛందంగా ఇళ్లు ఖాళీచేస్తున్న కాలనీవాసులు



కాలనీలో బైఠాయించి నిరసన

భాషా పండితుల బదిలీలు

☛ నేడు తెలుగు పండితులకు కౌన్సెలింగ్

☛ 20 తర్వాత కొత్త పాఠశాలల్లోకి

చిత్తూరు(విద్య), న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్‌లో భాగంగా భాషా పండితుల ప్రక్రియను డీఈవో శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం సాయంత్రం నగరంలోని పీసీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో బదిలీ ప్రకియను చేపట్టారు. మధ్యాహ్నం 2.30గంటలకు ప్రారంభం కావాల్సిన కౌన్సెలింగ్ వర్షం కారణంగా సాయంత్రానికి ప్రారంభమైంది. తమిళం, ఉర్దు, హిందీ పండితులు ఖాళీగా ఉన్న పాఠశాలల్లో వారు కోరుకున్న ప్రాంతానికి స్థాన చలనం పొందారు. బదిలీ కౌన్సెలింగ్‌లో చిత్తూరు డీవైఈవో ప్రసాద్, పర్యవేక్షకుడు పురుషోత్తం, సిబ్బంది, భాషా పండితులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మధ్యాహ్నం కురిసిన వర్షానికి పీసీఆర్ పాఠశాల ఆవరణం నీటితో నిండి చెరువును తలపించింది. దీంతో కౌన్సెలింగ్‌కు వచ్చిన పండితులు ఇబ్బంది పడ్డారు. ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియలో భాగంగా చివరి ఘట్టం తెలుగు పండితుల కౌన్సెలింగ్‌తో నేడు ముగియనుంది. ఈ మేరకు షెడ్యూల్‌ను డీఈవో ప్రకటించారు. గురువారం మధ్యాహ్నం 2గంటలకు పీసీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీలను నిర్వహించనున్నామని తెలిపారు.



భాషా పండితుల బదిలీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఈవో శామ్యూల్

20 వరకు బదిలీ ఉత్తర్వులు

ఇప్పుడు బదిలీ అయిన ఉపాధ్యాయులందరికి ఈ నెల 20కల్లా నియామక ఉత్తర్వులు అందే అవకాశం ఉందని డీఈవో పేర్కొన్నారు. ఉత్తర్వు అందిన వెంటనే సంబంధిత ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లి బాధ్యతలు స్వీకరించాల్సి ఉంటుందన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియ నేటితో ముగియనున్నదని చెప్పారు. స్థాన చలనం పొందిన ఉపాధ్యాయుల జాబితాను మరో పర్యాయం అధికారులు పరిశీలిస్తున్నారన్నారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత జాబితా ఆమోదం కోసం పాఠశాల విద్య కమిషనర్ సంధ్యారాణికి అందజేస్తారు. ఆమె సమ్మతి తెలిపిన తర్వాత అంతర్జాలంలో బదిలీ ఉత్తర్వు విడుదలవుతుందని పేర్కొన్నారు.

11 మండలాల్లో వర్షం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : నైరుతి రుతుపవనాలు, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మంగళవారం రాత్రి జిల్లాలోని 11 మండలాల్లో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షం కురిసింది. గుడిపల్లి మండలంలో 48.4 మి.మీటర్లు, కుప్పం 45.0, రామకుప్పం 26.0, వి.కోట 25.2, శాంతిపురం 18.0, నగరి 16.6, బైరెడ్డిపల్లె 6.4, పెద్దమండ్యం 4.4, మదనపల్లె 3.6, గుర్రంకొండ 2.2, పాలసముద్రం మండలంలో 1.2 మి.మీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో ఈ నెలలో సాధారణ వర్షపాతం 117.4 మి.మీటర్లు కురవాల్సి ఉండగా.. ఇప్పటివరకు 82.7 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.

చిత్తూరులో వర్షం

చిత్తూరు, పరిసర మండలాల్లో బుధవారం సాయంత్రం వర్షం కురిసింది. వర్షానికి చిత్తూరు నగరంలో వీధులన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు అవస్థలు పడాల్సి వచ్చింది. చిత్తూరుతో పాటు పరిసర మండలాలైన గుడిపాల, యాదమరి తదితర మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది.

అన్నదాతలో...
రేపు ఉదయం 6.30 గం.లకు
1. పత్తిలో పైపాటు ఎరువుల యాజమాన్యం
2. మొక్కజొన్నలో చీడపీడల నివారణ
3. పశువుల రవాణాలో జాగ్రత్తలు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు
రైతేరాజు
జైకిసాన్‌లో...
ఆంధ్రప్రదేశ్
నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. తోటపల్లి ఆయకట్టు రైతుల ఆందోళన బాట కాల్వల దీనావస్థపై నిరసనగళం
2. ఊరూర పశుగ్రాస క్షేత్రాలు విశాఖలో ప్రోత్సాహిస్తున్న పశుసంవర్ధకశాఖ
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వర్షాకాలంలో వెనామీ సాగులో జాగ్రత్తలు



వెనామీ సాగుకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో వర్షాలు పడితే బయటినీరు గుంతలోకి తీసుకోవడం తీవ్ర నష్టాలకు గురిచేస్తుంది. అక్వా రైతులు కొన్ని సూచనలు పాటిస్తే వేసవిలో మాదిరిగా సాగు చేసుకోవచ్చని ముత్తుకూరు మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.హరిబాబు తెలిపారు.

వెనామీ పెంపకానికి వర్షాకాలం అనుకూలం. కాని వాతావరణంలో ఎండ, వర్షం ఉన్నప్పుడు నీటిలోని ప్లవకాల్లో తేడా వస్తుంది. నీటి ఉష్ణోగ్రత, ఉదజని(పీహెచ్), కరిగి ఉన్న ప్రాణవాయువు వ్యత్యాసానికి గురైతే, రొయ్యలపై ఒత్తిడి ఏర్పడుతుంది. ఇలాంటి సమయాల్లో గుంతలో నీటిలోతు నాలుగు నుంచి ఐదు అడుగులు ఉండేలా చూసుకోవాలి. పిల్లలు వదిలే సమయం నుంచి ప్లవకాలు తగ్గకుండా ఏరియేటర్లు వాడుకోవాలి. దీంతో నీటిలో కరిగిన ప్రాణవాయువు కనీసం 5 పీపీఎం తగ్గకుండా ఉంటే, రొయ్యల్లో వ్యాధి నిరోధకశక్తి బాగుంటుంది. వర్షాకాలంలో.. వృథా మేత, రొయ్యలు విసర్జించే వ్యర్థాలతో మేలు చేసే బ్యాక్టీరియా సంఖ్య తగ్గిపోతుంది. పంట పూర్తి కాలంలో ప్రొబయాటిక్స్‌ను 3 నుంచి 4 దఫాలుగా వాడుకోవడం వలన సహజ చర్యలు ఏర్పడుతాయి. నేల స్వభావాన్ని బట్టి ఉదజని తక్కువ ఉన్నప్పుడు సున్నం వాడుకోవచ్చు. కరిగి ఉన్న ప్రాణవాయువు స్థాయి పడిపోతే రొయ్యల్లో వైట్‌స్పాట్ ఉధృతి పెరిగే అవకాశం ఉంది. అమోనియా వాయువులను స్థిరీకరించే బ్యాక్టీరియాను వృద్ధి చేసుకోవాలి. రొయ్యలు బలహీనపడిపోకుండా చూసుకుంటూనే విబ్రియో బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రించాలి. గుంతకు పరిసరాల్లో వైరస్ ప్రభావం ఉన్నపుడు బయటి నీటిని వాడకుండా జాగ్రత్తపడాలి. ఈ సమయంలో రసాయనాలు వినియోగించడం మరింత ప్రమాదం. విత్తనం వదిలిన 20 రోజుల నుంచి పట్టుబడి వరకు వైరస్ హాని పొంచి ఉంటుంది.

– న్యూస్‌టుడే, ముత్తుకూరు

కనకాంబరానికి పురుగుల బెడద



కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదా రంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల ద్వారా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేపపిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనంచేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసం పీల్చడంతో ఆకులు పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లనిబూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంద్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులిపురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రాములు కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



పూజానంతరం యాగమూర్తికి మహా మంగళ హారతులిస్తున్న అర్చకులు



వరసిద్ధుడి ఆలయ రాజగోపురంపై స్వర్ణకలశాలను ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

శాస్త్రోక్తంగా స్వర్ణ కలశస్థాపన...

- వేదమంత్రాలతో మార్మోగుతున్న వరసిద్ధుడి కొలువు
- నేడు ఆలయానికి మహా సంప్రోక్షణ

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయంలో శాస్త్రోక్తంగా స్వర్ణ కలశ స్థాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నెల్లూరుకు చెందిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి తమ సొంత నిధులతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయంలో అర్చకులు, వేదపండితులు ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ఇందులోభాగంగా చతుర్వేద పారాయణం, ద్వితీయకాల యాగశాల పూజ, ప్రధాన హోమం, పూర్ణాహుతి చేపట్టారు. అనంతరం మూలవిగ్రహానికి ప్రత్యేక మహా అభిషేకం నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్టుకు సంప్రదాయబద్ధంగా పంచామృతాభిషేకం చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి నివేదన సమర్పించారు. యాగశాలలో ప్రత్యేక పూజలందుకున్న స్వర్ణ కలశాలను ఆలయ తూర్పు, పశ్చిమ, విమాన గోపురాలలో ప్రతిష్ఠించారు. అనంతరం మహా నివేదన, మంగళ హారతి ఇచ్చారు. సాయంత్రం ఆలయంలో తృతీయకాల యాగశాల పూజ, ప్రధాన హోమం, మహా మంగళ హారతి ఇచ్చారు. భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో సుదర్శన హోమం...

వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ వీరాంజనేయస్వామి వారి ఆలయానికి స్వర్ణ కలశ స్థాపన పూజాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా బుధవారం ఉదయం ప్రారంభించారు. ఇందులో భాగంగా గోపూజ, అనుజ్ఞ, అంకుర్పాణ చేశారు. గురువారం ఉదయం ఆలయానికి మహా సంప్రోక్షణ చేయనున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు, దాతలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి, ఈఈ మురళీబాలకృష్ణ, ఏసీ హెచ్‌జీ వెంకటేష్, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు, కాణిపాకం సర్పంచి కేసీ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్‌ని విజయవంతం చేయండి

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎన్.మధుబాబు పిలుపునిచ్చారు. బుధవారం చిత్తూరులోని రెవెన్యూ భవన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏపీ ఐకాస అమరావతి జిల్లా అధ్యక్షులు విజయసింహారెడ్డితో కలిసి మిలియన్ మార్చ్ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 1.80 లక్షల కుటుంబాల్లో చీకటి నింపిన సీపీఎస్ విధానాన్ని రాష్ట్రం నుంచి పారద్రోలాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం సెప్టెంబరు 1వ తేదీన విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్ కార్యక్రమంలో ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏపీ ఐకాస అమరావతి జిల్లా అధ్యక్షుడు విజయసింహారెడ్డి మాట్లాడుతూ.. సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన మిలియన్ మార్చ్ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొని సీపీఎస్ ఉద్యోగులకు అండగా నిలుస్తామన్నారు. ఉద్యోగుల పోరాటాన్ని ఏపీఐకాస అమరావతి ముందుండి నడిపిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం నేతలు జ్ఞానశేఖర్, శ్రీకాంత్, శరత్‌బాబు, కళామణి, కళ్యాణ్, రాజేశ్వరి, సునీత, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఏపీసీపీఎస్ఈఏ, ఏపీఐకాస అమరావతి సంఘం నేతలు



హాజరైన భక్తులు



భక్తివేదాంత స్వామి వారికి అభిషేక దృశ్యాలు

వైభవంగా భక్తివేదాంత స్వామి ఆవిర్భావ దినోత్సవం

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: ఇస్కాన్ సంస్థాపకుడు, యుగ ధర్మమైన హరేకృష్ణ మహామంత్రమును, ఉపదేశములను, శ్రీకృష్ణుని దివ్యలీలలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసిన పరమపూజ్య ఏసీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల వారి 121వ ఆవిర్భావ శ్రీ వ్యాసపూజను బుధవారం తిరుపతి ఇస్కాన్ మందిరంలో వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి మరసటి రోజు భక్తి వేదాంత స్వామి ఆవిర్భవించిన రోజు కావడంతో ఇస్కాన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. దీనిలో భాగంగా బుధవారం ఉదయం 4.30గంటలకు శ్రీశ్రీ రాధాగోవిందులకు మహామంగళ హారతి నిర్వహించి, విశేషాలంకరణ చేశారు. ఉదయం 11.30 గంటలకు ప్రభుపాద లీలామృత ప్రవచనము, 12.30గంటలకు ప్రత్యేక అభిషేకం, ఒంటి గంటకు పుష్పాంజలి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి ఏడుగంటలకు ప్రత్యేక భజనలు నిర్వహించారు. తితిదే మైదానంలో రాత్రి 7.30గంటలకు ఆధ్యాత్మిక నృత్యనాటిక ప్రదర్శనలు నగరవాసులను, భక్తులను అలరించాయి.



సాంస్కృతిక కార్యక్రమాలు



వీడియో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న

లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయండి

జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లా అభివృద్ధిలో కీలకమైన అంశాల్లో నిర్దేశించిన కనీస లక్ష్యాలను సాధించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న చెప్పారు. బుధవారం రాత్రి జిల్లా సచివాలయం నుంచి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, శాఖల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. ఈనెల 17వ తేదీ నుంచి మూడవ విడత ప్రత్యేక పథకాల పరిశీలన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మొదటి రెండు విడతల్లో వెనుకబడిన మండలాలు ఈసారి మరింత ప్రగతి సాధించి తమ ర్యాంకులను మెరుగుపరుచుకోవాలన్నారు. నీరు-ప్రగతి, మరుగుదొడ్ల నిర్మాణం, సీసీరోడ్లు, మొక్కల నాటడం, గృహనిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పోరేషన్ ద్వారా రాయితీ రుణాల మంజూరు అంశాల్లో అధికారులు ప్రగతి సాధించాలన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షలు, తనిఖీలు పెరుగుతాయన్నారు. నిర్దేశించిన మేర లక్ష్యాలను కచ్చితంగా చేరుకోనేలా అధికారులు కృషి చేయాలన్నారు. పంచాయతీల్లో వ్యర్థాల నిర్వహణ పక్కాగా నిర్వహించాలన్నారు. చెత్తతో ఆదాయం సంపాదించే స్థాయికి ఎదగాలన్నారు. నీటి సంరక్షణకు గట్టిగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో వచ్చే నీటిని కుంటలు, చెరువుల్లోకి మళ్లించాలన్నారు. సమావేశంలో జేసీ-2 చంద్రమౌళి, శిక్షణ కలెక్టరు కీర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



యువ సేవా కార్యకర్తలకు పురస్కారాన్ని అందిస్తున్న జేసీ-2 చంద్రమౌళి

సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి: జేసీ

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే : సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని జేసీ-2 చంద్రమౌళి కోరారు. నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన యువ సేవా కార్యకర్తలకు 15 రోజులపాటు నిర్వహించిన శిక్షణా శిబిరం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేసీ-2 మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధికంగా యువత ఉన్న దేశం మనదని, యువత నైపుణ్యాల్ని పెంచుకుని దేశ పురోభివృద్ధికి దోహదపడాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వృత్తి, చదువుతోపాటు సేవా కార్యక్రమాల్ని నిర్వహించేందుకు సమయం కేటాయించాలన్నారు. యువ సేవా కార్యకర్తలు గ్రామాల్లో యువజన, మహిళా సంఘాలు స్థాపించేలా చైతన్యం కల్గించి అభివృద్ధి కార్యక్రమాల్ని విరివిగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్గించి ప్రతిఒక్కరూ లబ్ధిదారులుగా చేర్చేందుకు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన యువ కార్యకర్తలకు పురస్కారాల్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం జిల్లా సమన్వయ అధికారి భరత్, గణాంకాధికారి బాబురెడ్డి, విశ్రాంత అధ్యాపకులు దయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

POLICE SI/CONSTABLE | GROUP-IV VRO/ VRA
NEW BATCH STARTS ON 19.08.2017 @ 10AM
FREE DEMO CLASSES ON SAT & SUN
Sreedhar's CCE
Prakasam Road, TIRUPATI
2260999
9849160043

SHINE
IAS STUDY CIRCLE, TIRUPATI BRANCH
GROUP-II
2017 గ్రూప్-2 పరీక్షల్లో ప్రభంజనం సృష్టించిన షైన్
లాంగ్ టర్మ్ బ్యాచ్
అడ్మిషన్లు జరుగుచున్నవి
8186003399
8186884499

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT